TIMES OF VARTHA (30-09-2025)MA_times of varha main (13-2).qxd 10/11/2025 6:31 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ శనివారం, 11 - అక్టోబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 72 పేజీలు 08 వెల : 6/-

## హైడ్రా చర్యలతో ఆక్రమణదారుల్లో దడ

- మంచి ఫలితాలు ఇస్తోందన్న డిప్యూటి సిఎం
- హైటెక్స్ ప్రాపర్టీ షో ప్రారంభించిన భట్టి



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** హైడ్రాతో కొంత భయం ఏర్పడినా ఫలితాలు కనిపిస్తున్నా యని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చె ప్పారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థ లాలు, చెరువులను హైడ్రా కాపాడుతోందని వివరించారు. దీంతో ఆక్రమణదారుల్లో భయం పెరిగిందని, ప్రభుత్వ భూములకు భరోసా దక్కిందని అన్నారు. ఇకపోతే హైద రాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు కేటా యిస్తున్నట్లు తెలిపారు. గత రెండేళ్లలో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చె ప్పారు. మూసీ నది సుందరీకరణకు ప్రభు త్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో నగర ముఖ చిత్రం మార్చబోతున్నట్లు

మిగతా 6లో..

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్

- మోసం చేయడంలో ఇద్దరి జీన్స్ ఒక్కటే
- జూబ్లీహిల్స్‌లో గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇస్తాం
- పార్టీ నేతల సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** బీసీలను బిఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. కాంగ్రెస్, బీ ఆర్ఎస్ జీన్స్ ఒక్కటేనని ఎద్దేవా చేశారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యా ల య ంలో గ్రేటర్ పరిధి జిల్లాల సమావేశం నిర్వహి ంచారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు ది శానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. భాజపాతోనే బీసీలకు న్యాయం జరు గుతుందనే నిర్ణయానికి ప్రజలు కూడా వచ్చా రన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తామనే నమ్మకం తమకు ఉందని చెప్పారు. నగరాన్ని ప్రపంచానికే తలమానికంగా మారుస్తామని భా రత రాష్ట్ర సమితి గతంలో చెప్పింది.. కానీ అం దుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు పడ లేదు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడా నికి ఎన్నో హామీలు ఇచ్చింది. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగా యి. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తాం. ఈ ఉప ఎన్నికలో గెలిచి ప్రధాని మోదీకి గిఫ్ట్‌గా ఇవ్వాలి. రేపటి నుంచి కార్య కర్తలు, నేతలు జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేయా లి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందాన్ని తిప్పికొట్టాలని

మిగతా 6లో..

## రిటైర్ అయి రెండేండ్లు అయినా బెనిఫిట్స్ లేవు..



- రేవంత్ సర్కార్‌పై ఎంపీ ఈటల ధ్వజం

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ పొంది రెండేండ్లు అవుతున్నప్పటికీ కూడా, వారు బెనిఫిట్స్ పొందలేకపోతున్నారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ దుస్థితికి సీఎం రేవంత్‌రెడ్డినే కారణమని ఈటల రాజేం దర్ విరుచుకుపడ్డారు.ప్రభుత్వ ఉద్యోగి రిటైర్మెం ట్ పొందిన రోజు కారులో కూర్చోబెట్టి, రిటైర్మె ంట్ డబ్బుల చెక్కును ఇచ్చి పంపాలని కేసీఆర్ అన్నాడు. ఈ విషయం మీ అందరికీ తెలుసు. కానీ ఈ కాంగ్రెస్ పాలనలో రెండేళ్లు అయినా, ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేక పోతున్నారు అని ఈటల రాజేందర్ గుర్తు చేశారు. కొద్ది మంది కమీషన్లు ఇచ్చి రిటైర్మెంట్ బెనిఫిట్స్ తెచ్చుకుంటున్నరు. కొద్ది మందేమో కోర్టు కు పోయి తెచ్చుకుంటున్నరు. ఆ దుస్థితి ఏర్పడింది ఇవాళ. ఏమన్న అంటే రాష్ట్రం దివాళా తీసింది అని ప్రభుత్వం అంటుంది. నీవు అధికారంలోకి వచ్చినప్పుడు తెల్వదా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి. అనేక వేదికలపై మాట్లాడారు కదా..? రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలవకుండానే హామీలు ఇచ్చారా..? ఆరు గ్యారెంటీలు గురించి ఇవాళ ఎవరు మాట్లాడ తలేరు. హామీల గురించి ఎవరు మాట్లాడు తలేరు. మేనిఫెస్టో గురించి ఎవరు మాట్లాడు తలేరు. ఉన్నవాటిని అమలు చేయండని ప్రజ లు అంటున్నరు. ఉన్న పెన్షన్లు సమయానికి ఇవ్వండి దండం పెడుతం అంటున్నరు. ఇది రాష్ట్రంలో నెలకొన్న దుస్థితి అని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ మండిపడ్డారు.

## హక్కుల నేతకు నోబెల్ శాంతి



న్యూఢిల్లీ : నోబెల్ శాంతి బహుమతి పొందాలన్న డోనా ల్డ్ ట్రంప్ ఆశలు కల్లలయ్యాయి. వెనిజువెలాకు చెందన ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరీచా మచాడోను 2025 నోబెల్ శాంతి బహుమతి వరించింది. వెనిజులా లో ప్రజాస్వామ్యం, మానవహక్కులకోసం, దేశంలో నిరంకుశ పాలనను అంతం చేసేందుకు శాంతియుత పోరాటానికి నాయకత్వం వహించిన ఉ క్కుమహిళ ప్రతిపక్షనాయకురాలికి నోబెల్ శాంతి బహుమతి లభించిం ది. టైమ్ మ్యాగజైన్ 2025 ప్రపంచంలో 100 మంది అత్యంత ప్రతితభావంతమైన వ్యక్తుల జాబితాలో కూడా ఆమె స్థానం సంపాదించుకున్నారు. వెనిజువెలా ప్ర స్తుత అధ్యక్షుడు నికోలస్ మదురో గత సంవత్సరం ఎ న్నికలలో రిగ్గింగ్ చేసి గెలిచారని చేసిన తర్వాత ప్రతిపక్షనేత 58 ఏళ్ల మరియా కొరిచా మచాడో అజ్ఞాతం లో ఉన్నారు.నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించిన నర్వేజియన్ నోబెల్ కమిటీ చైర్మన్ జోర్గెన్ వాట్నే ఫ్రై డ్నెస్ శుక్రవారం ఓస్లోలో విలేకరులతో మాట్లాడారు. వెనిజువె లాలో ప్రజాస్వామ్య ఉద్యమ నాయకురాలిగా, మారియా కొరీనా మచాడో ఈ మధ్యకాలంలో లాటిన్ అమెరికాలో అత్యంత ధైర్య బ్లాగులు సాహసికురాలిగా నిలిచారు.

## రూ.2,221 కోట్లు ఇవ్వాలి

- రుణ సామర్థ్యాన్ని పునరుద్ధరించాలి
- ఎయిమ్స్ ఏర్పాటుకు ఆమోదం వేగవంతం చేయాలి
- బకాయిలుగా మారిన వరి సేకరణ సబ్సిడీ మంజూరు వెంటనే జరగాలి
- ప్రధాని మోడీతో కేరళ సీఎం పినరయి విజయన్



**న్యూఢిల్లీ :** వయనాడ్ విపత్తులో బాధితుల పునరావాసం కోసం కేంద్రం రూ.2,221.03 కోట్లు ఇవ్వాలని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ డిమాండ్ చేశారు. ఎయిమ్స్ ఏర్పాటుకు ఆమోదం వేగవంతం చేయాలని కోరారు. శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కలిశారు. ఈ సందర్భంగా కేరళ పురోగతి, ఉ పశమనం, ఆర్థిక స్థిరత్వం వంటి ముఖ్యమైన అంశాలపై తక్షణ జోక్యం చేసుకోవాలని కోరారు. భైరవన్ థెయ్యం శిల్పాన్ని ప్రధానికి సీఎం అందజేశారు. అలాగే నలుగురు కేంద్ర మంత్రులను కూడా విజయన్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం పినరయి విజయన్ విలేకరులతో మాట్లాడుతూ వయనాడ్‌లోని ముండక్కై చూరల్మాల విపత్తు బాధితుల పునరావాసం కోసం జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి (ఎన్డీఆర్ఎఫ్) నుంచి రూ. 2,221.03 కోట్లు కేటాయించాలని పునరుద్ఘాటించానని తెలిపారు. దీనిని రుణంగా కాకుండా ఉపశమనం, పునర్నిర్మాణానికి గ్రాంట్‌గా పరిగణించాలని కూడా తాను అభ్యర్థించానన్నారు. ఆర్థిక ఇబ్బందుల గురించి ప్రధాని మోడీని ఒప్పించడానికి కూడా ప్రయత్నించానని తెలిపారు. "రుణ సామర్థ్యాన్ని పునరుద్ధరి ంచడం, ఐజీఎస్టీ రికవరీని తిరిగి చెల్లించడం, అదనపు బడ్జెట్ రుణాలలో కోతను వాయిదా వేయాలి. జీఎస్డీపీలో అదనంగా 5 శాతం రుణం తీసుకోవడానికి అనుమతించాలి. జాతీయ రహదారి భూసేకరణ ఖర్చులో 25 శాతం భరించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలి" అని ఆయన డిమాండ్ చేశారు. "కోజికోడ్‌లోని కినలూర్‌లో గుర్తించిన స్థలంలో ఎయిమ్స్ ఏర్పాటుకు ఆమోదం వేగవంతం చేయాలి. వేగవంతమైన పట్టణీకరణను దృష్టిలో ఉంచుకుని, శాస్త్రీయ పట్టణ ప్రణాళిక, నిర్మాణ పరిశోధనలను బలోపేతం చేయడానికి రాష్ట్రంలో ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ స్కూల్ (ఎస్పీఏ)ను ఏర్పాటు చేయాలి. సాంకేతిక అడ్డంకుల కారణంగా బకాయిపడిన వరి సేకరణ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలి. ఇందులో భాగంగా రవాణా ఛార్జీలకు సంబంధించిన 257.41 కోట్లు ఇవ్వాలి. ఈ మొత్తంలో బకాయిలు వరి రైతులకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను కలిగిస్తున్నాయి" అని తెలిపారు. ఈ డిమాండ్లు రాష్ట్ర సంక్షేమం కోసం మాత్రమే కాకుండా, విపత్తు నిర్వహణ, ఆర్థిక సమాఖ్యవాదం, ఆరోగ్యంలో పురోగతి, విద్యా సమానత్వం, ఆహార భద్రత, స్థిరమైన పట్టణీ కరణ అనే జాతీయ లక్ష్యాలతో కూడా ముడిపడి ఉన్నాయని ప్రధాని మోడీకి వివరించారు. "రాష్ట్రానికి ఉన్న కీలకమైన అవసరాలను కేంద్రం ఇప్పటివరకు పరిగణనలోకి తీసుకోలేదు. అటువంటి పరిస్థితిలోనే డిమాండ్లు లేవనెత్తడం, వాటి తీవ్రతను ప్రధాని, కేంద్ర మంత్రులకు వివరించాం. రాష్ట్రానికి ఇచ్చిన వాగ్దానాలను కేంద్రం నెరవేరుస్తుందని నేను ఆశిస్తున్నాను" అని సీఎం పినరయి విజయన్ అన్నారు.

## త్వరలో ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** ప్రజా ప్రభుత్వం లో చేనేత కార్మికులకు మహర్దశ పట్టనుందని చే నేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శు క్రవారం సచివాలయంలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ తో పాటు జౌళి టెస్కో ఉన్నతాధికారులతో మం త్రి తుమ్మల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 64 లక్షల 69 వేల192 మహిళా శక్తి చీరల పంపిణీ కోసం 4 కోట్ల 34 లక్షల మీటర్ల క్లాత్ అవసరం ఉండగా ఇప్పటి వరకు 3 కోట్ల 65 లక్షల మీటర్ల క్లాత్ పవర్ లూమ్ కార్మికులు ఉత్పత్తి చేశారని తెలిపారు. ఇప్పటి వరకు 33. 35 లక్షల చీరలు జిల్లా స్థాయి గోడౌన్స్ కు టె స్కో ఆధ్వర్యంలో సరఫరా చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు ఉత్పత్తి కోసం 6,900 మంది నేత కార్మికులకు ఆరు నుంచి ఎనిమిది నెలల వరకు ఉపాధి కలుగగా తద్వారా నేత కార్మికులకు ప్రతి నెల 18 నుంచి 22 వేల వేతనం పొందుతున్నారన్నారు. ఇం దిరా మహిళా శక్తి చీరలు ఉత్పత్తి సరఫరా నవంబర్ 15 నాటికి పూర్తి చేసి జిల్లా గోడౌన్స్ కు తరలించి పంపిణికి సిద్ధం చేయాలని మంత్రి సూ చించారు. చేనేత కార్మికులు రుణమాఫీ అంశంపై ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. సాధ్యమయినంత త్వరలో వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసి వారి అకౌంట్స్ లో డబ్బులు జమ చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. చేనేత కార్మికులకు లక్ష వరకు వ్యక్తిగత రుణమాఫీతో 6,780 మంది రుణ విముక్తులు కానున్నారని మంత్రి చెప్పారు. తెలంగాణ చేనేత బ్రాండ్ కొరకు గతంలోనే తెలంగాణ చేనేత లేబుల్ ఆవిష్కరించడం జరిగిందని, ఈ చేనేత లేబుల్ ద్వారా నాణ్యమైన చేనేత ఉత్పత్తులు వినియోగ దారులకు అందుబాటులోకి వస్తాయని మంత్రి వివరించారు. తెలంగాణ నేతన్న భరోసా పథకంలో భాగంగా చేనేత కార్మికులకు ప్రోత్సాహం ఇవ్వడం కోసం ఈ ఏడాది రూ. 48.80 కోట్లు కేటాయించామని తెలిపారు.ఈ పథకంలో భాగంగా చేనేత ఉ త్పత్తులు చేసిన చేనేత కార్మికులకు ఒక్కొక్కరికి 18 వేలు, అనుబంధ కార్మికులకు 6 వేలు ప్రోత్సాహకం కింద అందించడం జరుగుతుందని, ఈ పథకంలో ఏడాదిలో రెండు విడతలుగా ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. చేనేత కార్మికులకు మేలు చేసేలా నిబంధనలు సరళీకృతం చేసి అమలు అయ్యేలా చూడాలని అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం, 11-10-2025


## 13న ఉచిత హోమియోపతి వైద్య శిబిరం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- జాతీయ ఆయుష్ పథకంలో భాగంగా అక్టోబర్ 13న జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న హోమియోపతి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఆయుష్ శాఖ, వైద్య శిబిరం ఇంచార్జ్ డాక్టర్ సిహెచ్ స్పందన శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జాతీయ ఆయుష్ పథకం క్రింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత హోమియోపతి వైద్య శిబిరం, ఆరోగ్య అవగాహన సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థులపై ఫీజుల భారాన్ని తగ్గించాలి

**ఫీజులు తగ్గించకపోతే విస్తృతంగా ఆందోళనలు**

**పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- కేయూ పరిధిలోని డిగ్రీ కోర్సులో మొదటి సెమిస్టర్ విద్యార్థులకు భారీగా పెంచిన వివిధ రకాల ఫీజులను తగ్గించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ శుక్రవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలో డిగ్రీ కోర్సులలో 2025 - 26 ప్రవేశాలు పొందిన ఫస్ట్ ఇయర్ మొదటి సెమిస్టర్ విద్యార్థులకు వివిధ రకాల ఫీజులను ప్రభు త్వం భారీగా పెంచి, పేద విద్యార్థులపై భారాన్ని మోపిందని ఆరోపించారు. ఒక్కో విద్యార్థికి రిజిస్ట్రేషన్ ఫీజు గతంలో 80 రూపాయలు ఉండగా, దానిని ఇప్పుడు 1200 రూపా యలకు పెంచారని, అదేవిధంగా రికగ్నేషన్ ఫీజు గతంలో 400 రూపాయల నుండి 800 రూపాయలకు, ఐయూ డిఎఫ్ ఫీజును 60 రూపాయల నుండి 300 రూపా యలకు, ఎస్డబ్ల్యూఎఫ్ ఫీజును 50 రూపాయలు నుండి 200 రూపాయలకు పెంపుదల చేసి విద్యార్థులపై తీవ్ర భారాన్ని మోపారన్నారు. ఒక్క పరీక్ష ఫీజు మాత్రమే 750 రూపాయలు గతంలో మాదిరిగానే కొనసాగిస్తున్నారని తెలిపారు. గతంలో ఒక్కొక్క విద్యార్థి ఆయా అన్ని రకాల ఫీజుల కింద 1340 రూపాయలు చెల్లించే వారని, ఇప్పుడు వాటిని ఏకంగా అన్ని ఫీజులు కలిపి 3250 రూపాయలకు పెంపుదల చేశారన్నారు. గతం కంటే ఒకేసారి ఒక విద్యార్థి పై 1910 రూపాయలు ఫీజు ద్వారా పడుతుందన్నారు భారం పడుతుందని, ఇంత భారం మొత్తంలో పెంచిన ఫీజులతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. పేద విద్యార్థులు ఏమాత్రం కట్టలేని ఫీజుల భారాన్ని విద్యార్థులపై ప్రభుత్వం మోపడం సరైనది కాదన్నారు. తక్షణమే ప్రభుత్వం పునర్ ఆలోచించి,ఫీజుల భారాన్ని తగ్గించకపోతే,పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు వంశీ,మనోహర్‌లు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా బీసీ సంఘాల రాస్తారోకో



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ బీసీ సమాజ్, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్, బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి మనోహర్ లు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ బీసీలకు రావాల్సిన హక్కులు రాకపోవడం వల్ల బీసీలు వెనుకపాడుకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో అనేక బిసి ఉద్యమాల ఫలితంగా కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లను కల్పిస్తూ జీఓ ను తీసుకురావడం జరిగిందని, ఈ మేరకు స్థానిక సంస్థ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు కల్పిస్తూ ముందుకు పోతున్న తరుణంలో అగ్రవర్ణాలకు చెందిన రెడ్డిలు బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీఓ కు వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించారు. నిన్న హైకోర్టులో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్ లను, స్థానిక సంస్థ ఎన్నికలను సైతం నిలిపివేయడం జరిగిందని వివరించారు. ఈ తీర్పు బీసీ మెజార్టీ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఇప్పటికైనా మెజార్టీ ప్రజలైన బీసీ లకు అనుకూలంగా వ్యవహరించి, బీసీ లకు దక్కాల్సిన విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ముందుకు రావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పార్టీలకు అతీతంగా బీసీ నాయకులు అందరూ ఏకతాటిపైకి వచ్చి, బీసీ ప్రజలకు రావాల్సిన రిజర్వేషన్లు సాధించడంలో ముందు బాగాన ఉండాలని పిలుపునిచ్చారు. లేనిపక్షంలో బీసీ ప్రజల ముందు దోషులుగా నిలబెడతామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా హైకోర్టుకు అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల పై తన అభిప్రాయం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం అన్ని బీసీ సంఘాలను, అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని, బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో పెట్టడం కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు బీసీల ప్రజల మనోభావాలతో చెలగాట మాడితే రాబోయే కాలంలో రాష్ట్రాన్ని స్తంభింప చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అగ్రవర్ణాలు సైతం బీసీలకు రావాల్సిన హక్కులకు అడ్డుపడితే అగ్రవర్ణ ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఓట్లతో బుద్ధి చెబుతామన్నారు. బీసీ సంఘాల నాయకులు కర్నే శ్రీధర్, ఏదునూరి రమేష్, విద్యార్థి ఉద్యమ నాయకుడు చేరాల వంశీ, బొలిశెట్టి లక్ష్మణ్, గరిగే చేరాలు, వైద్య భాస్కర్, వైద్య రవి, కట్కోజుల రమణాచారి, వికంటి రవీందర్, నరసింహ చారి, రాళ్లబండి రాజన్న లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమ నేత నగాటి నారాయణ ఘన నివాళి




టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్ యుటిఎఫ్ పూర్వ అధ్యక్షులు నాగటి నారాయణ తృతీయ వర్ధంతి టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వారి స్వగ్రామం పెద్ద బీరవల్లి గ్రామంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యుటిఎఫ్ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసిన కామ్రేడ్ నాగటి నారాయణ ఉపాధ్యాయ ఉద్యమానికి ఎనలేని సేవ చేశారని, ఉపాధ్యాయ ఉద్యమ రథసారథిగా ఉపాధ్యాయులకు అనేక ప్రయోజనాలు సాధించి పెట్టారని, కడవరకు తాను సమ సమాజ స్థాపన నవ సమాజ నిర్మాణం కోసం, ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కోసం కృషి చేశారని అన్నారు. నేటి ఉపాధ్యాయ ఉద్యమానికి ఆదర్శనీయమని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి.గోపాలరావు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

**కేంద్రీయ విద్యాలయ ఇంచార్జీ ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో శుక్రవారం ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు నాయకత్వ లక్ష్యాలను పెంపొందించుటకు ప్రతిభ కలిగిన విద్యార్థిని విద్యార్థులకు బ్యాడ్జిలను,సాష్ లను ప్రిన్సిపాల్ అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మార్చి ఫస్ట్ చేస్తూ. విద్యార్థుల నైపుణ్యాలను ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చు కోవాలని సూచించారు. దేశ భవిష్యత్తుకు నాంది పలికేలా ఉండాలని కోరారు. చదువుతో పాటు సమకాలీన విషయాలపై,సామాజిక కార్యక్రమాల్లో ముందు వరసలో ఉండి సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## విదేశీ ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ఆధ్వర్యంలో కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖకు చెందిన నమోదిత నియామక సంస్థ, రాష్ట్రానికి చెందిన అర్హత, నైపుణ్యం, అర్థ నైపుణ్యం గల కార్మికులకు విదేశీ ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. టామ్ కామ్ గ్రీస్ లో హాస్పిటాలిటీ, నిర్వహణ, సేవా రంగాలలో వివిధ పాత్రలలో ఒక్క వేయి విదేశీ ఉద్యోగ అవకాశాలను పొందిందని, హోటల్ మేనేజ్మెంట్ లో డిప్లమా, డిగ్రీ అర్హత కలిగిన వారు, ప్రభుత్వ అనుమతితో నైపుణ్య ధ్రువీకరణ పొందిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఉచిత వసతి, భోజనం, భీమా అందించడం జరుగుతుందని అన్నారు. చివరి నెల జీతంతో విమానం టికెట్ ఖర్చులు తిరిగి చెల్లించబడతాయని, 8 గంటల పని, 45 నిమిషాల విరామం, అదనపు పనిగంటలకు అదనపు వేతనం ఉంటాయని తెలిపారు. ఆంగ్ల భాషలో నైపుణ్యం కలిగి ఉండాలని, వీసా, ఖర్చులు అభ్యర్థి వహించాలన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ నవీకరించబడిన రెజ్యూమ్ ను కు ఈ - మెయిల్ చేయాలని, ఇతర వివరాలకు 9440052081, 9440051452 నెంబర్లు, వెబ్ సైట్ లో సంప్రదించవచ్చునని సూచించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మల్లికార్జున ఖర్గేను పరామర్శించిన మంత్రి వివేక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను న్యూఢిల్లీలో గురువారం రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనతో రాష్ట్ర అభివృద్ధి, యువత ఉపాధి అవకాశాలు తదితర వివిధ అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, తెలంగాణ యువత దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కీలకపాత్ర పోషిస్తున్నారని వివరించారు. రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకొని యువతకు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజెన్సీ (బిఏ), గోథే జెంట్రమ్ హైదరాబాద్, జర్మనీ ప్రముఖ కంపెనీల భాగస్వామ్యంతో టామ్కామ్ ప్రాజెక్టును విజయవంతంగా ముందుకు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆస్బిల్డింగ్ ప్రోగ్రాం కింద టెక్నికల్ ట్రేడ్స్, లాజిస్టిక్స్, కన్స్ట్రక్షన్ వంటి రంగాల్లో అత్యంత శిక్షణ అందిస్తున్నామన్నారు. అదేవిధంగా ట్రిపుల్ వన్ ప్రాజెక్టు కింద జర్మనీ సహకారంతో అర్హత కలిగిన తెలంగాణ నర్సులకు ఉచితంగా జర్మన్ భాష శిక్షణ అందించి, జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. బ్రిడ్జింగ్ బార్డర్స్ ప్రోగ్రాం తో నర్సింగ్ విద్యార్థులకు డిగ్రీతోపాటు జర్మన్ భాషలో శిక్షణ అందజేస్తున్నామన్నారు. ఈ పైలట్ ప్రాజెక్టును నిమ్స్, టిఎస్ఆర్టిసి నర్సింగ్ కళాశాలలో విజయవంతంగా ప్రారంభించామని తెలిపారు.

## సమాచార హక్కు చట్టాన్ని నిబంధనల ప్రకారం అమలు చెయ్యాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- సమాచార హక్కు చట్టంలో అందిన దరఖాస్తులకు సంబంధించిన సమాచారాన్ని నిబంధనల ప్రకారం అర్జిదారులకు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార, సహాయ ప్రజా సమాచార అధికారులతో సమాచార హక్కు చట్టం - 2005పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం ఆవశ్యకమని, సమాచార హక్కు చట్టం నిర్వహణలో పారదర్శకత ప్రామాణికమని, అభ్యర్థులు దరఖాస్తులో కోరిన సమాచారాన్ని చట్టం నిబంధనలకు లోబడి అందించాలని, అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు. ఈ చట్టం అమలుతో పని సామర్థ్యం పెరుగుతుందని, దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా అందించాలని తెలిపారు. అధికారులు సమాచార చట్టాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లాలని, ప్రజా సంఘాల సభ్యులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి, చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అర్జీదారులు కోరిన సమాచారాన్ని అందించడంతో ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ప్రతి అంశంపై అవగాహన కలిగిన పౌరులు సమాజాభివృద్ధికి పునాది లాంటి వారని అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రతి భారత పౌరులకు వర్తిస్తుందని, ఈ చట్టాన్ని వినియోగించుకుని సమాచారం తెలుసుకోవడంతో మాట్లాడడం, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో జరిగే ప్రతి విషయంపై అవగాహన కల్పించి పూర్తి సమాచారం తెలియజేయడంతో పారదర్శకమైన ప్రభుత్వ పాలన ప్రజలకు అందుతుందని వివరించారు. సమాచార హక్కు చట్టాన్ని గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాల అభివృద్ధే భారతదేశ ఆశయం

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**అంతర్జాతీయ వేదికపై దేశం తరపున గళం**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- ప్రపంచ దేశాలన్నీ కలిసి అభివృద్ధి చెందాలనేదే భారత దేశం ఆశయమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. న్యూయార్క్ లో జరుగుతున్న ఐక్య రాజ్య సమితి రెండో కమిటీలోని మ్యాక్రో ఎకనామిక్ పాలసీ ప్రశ్నలు, ఫైనాన్స్ ఫర్ డెవలప్మెంట్ పై జరిగిన సాధారణ చర్చల్లో ఆయన దేశం తరపున ప్రసంగించారు. ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం సంక్షోభ దశలో ఉందని, వృద్ధి మందగించిందని తెలిపారు. ఇలాంటి సమయంలో ప్రపంచ వాణిజ్యం సమ్మిళిత అభివృద్ధికి ఇంజిన్‌లా పని చేయాలని సూచించారు. న్యాయమైనా, పార దర్శకమైన, సమగ్ర వ్యాణిజ్య వ్యవస్థకే భారత దేశం ఎప్పుడూ మద్దతు ఇస్తుందని తెలిపారు. అంత ర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలు అవసరమని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశాల గొంతుక ప్రపంచ వేదికలపై వినిపించాలన్నదే భారతదేశం అభిప్రాయమన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ(డబ్ల్యూటీఓ) ఆధ్వర్యంలో ఉన్న అంతర్జాతీయ వ్యాపార నియమాలకు దేశాలన్నీ కట్టుబడి ఉండాలని సూచించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యం గ్లోబల్ వ్యాల్యూ చైన్ లో పెరగాలని, అప్పుల పారదర్శకత, సమర్థవంతమైన నిర్వాహణ అత్యవసరమని వివ రించారు. సమ్మిళిత అభివృద్ధి సాధించాలంటే పెట్టుబడులను వేగంగా సమీకరించాలని, అన్ని దేశాలు కలిసికట్టుగా ముందుకు సాగితేనే స్థిరమైన ప్రపంచ అభివృద్ధి సాధ్యమని తెలిపారు.

## ఐఎన్టియుసి కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:- సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా ఏరియాకు చెందిన వై సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు సత్యనారాయణ కు గురువారం యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బి జనక్ ప్రసాద్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, తనకు పదవి బాధ్యతలు అప్పగించిన యూనియన్ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా తనకు అన్ని విధాలుగా సహకరించిన యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, కేంద్ర కమిటీ నాయకులు మిట్ట సూర్య నారాయణ, పానుగంటి వెంకటస్వామి, డి శంకర్ రావు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా తనకు అన్ని విధాలుగా సహకరించిన ఏరియాలోని యూనియన్ నాయకులకు, ఏరియాలోని అన్ని గనుల, విభాగాల యూనియన్ నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యూనియన్ ఆదేశాల మేరకు కార్మికుల సమస్యల పరిష్కారానికి, యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రానున్న సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్టియుసి యూనియన్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం, 11-10-2025


# పేదల ఆకలి తీర్చేందుకే 'ఇందిరమ్మ క్యాంటీన్లు '

**త్వరలో టిఫిన్ సేవలు ప్రారంభం: శేరి సతీష్ రెడ్డి**

**కూకట్‌పల్లిలో కాంగ్రెస్ నేతల భోజన పరిశీలన**

**ఆహార నాణ్యత, రుచిపై**

**సంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ క్యాంటీన్'లో పేదలకు అందుతున్న భోజనం నాణ్యత, రుచిని కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరిశీలించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు క్యాంటీన్‌ను సందర్శించి స్వయంగా భోజనం చేశారు. పప్పు, కర్రి, పచ్చడి తో భోజనం రుచిగా ఉన్నట్లు నేతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడ భోజనం చేస్తున్న స్థానికులతో నేతలు మాట్లాడి, ఆహారం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజనం మాత్రమే అందిస్తున్నారు. రూ. 5 చెల్లించి పేదలు కడుపునిండా భోజనం చేస్తున్నారు. ఒక భోజనం పూర్తి ఖరీదు రూ. 29.83 కాగా, ఇందులో లబ్ధిదారుడు రూ.5 చెలిస్తుండగా, మిగిలిన రూ. 24.83ను జీహెచ్ఎంసీ (జీహెచ్ఎంసీ) సబ్సిడీ రూపంలో భరిస్తోంది.భోజనం నాణ్యత, రుచి చాలా బాగున్నాయని, ఇంత తక్కువ ధరలో మంచి ఆహారం దొర కడం సంతోషంగా ఉందని స్థానికులు నేతలకు తెలిపారు. ప్రజల నుంచి సానుకూల స్పందన రావడంతో నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం సతీష్ రెడ్డి మాట్లా డుతూ... ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం, ఆకలి తీర్చాలనే సంకల్పంతోనే ఈ ఇందిరమ్మ క్యాంటీన్‌లను తిరిగి ప్రారంభించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజల శ్రేయస్సు కోసం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నేతలు ముఖ్యమైన ప్రకటన చేశారు. ప్రస్తుతం మధ్యాహ్నం 12:00 గంటల నుంచి 2:30 గంటల వరకు భోజనం అందిస్తుండగా, త్వరలోనే ఉదయం 7:00 గంటల నుంచి 9:30 గంటల వరకు కేవలం రూ. 5 కే టిఫిన్ సేవలను కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ నాయుడు,114 డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్,115 డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, మేకల మైకల్, ఏఎంసీ డైరెక్టర్ ఫణీంద్ర, డివిజన్ సీనియర్ నాయకులు రాజేష్ గౌడ్, కృష్ణారెడ్డి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో నిరసన,ర్యాలీ.బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేసిన తెలంగాణ రాష్ట్ర గౌడ యువజనరాష్ట్ర అధ్యక్షుడు పంది రాజు గౌడ్.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు పోలవరం సంతోష్**

**రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య....**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి పట్టణంలోని రిటైర్డ్ ఉపాధ్యాయ భవనంలో నూతన రిటైర్డ్ఉద్యోగుల సంగం తెలంగాణ రాష్ట్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సీతారామయ్య పత్రిక సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తుంగతుర్తి శాఖ కార్యవర్గం నూతనంగా 2025 నుండి 28 వరకు నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత సంవత్సరం మండల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పోలవరపు సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రిటైర్డ్ ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. పెన్షన్స్ తీసుకుంటున్న ప్రభుత్వ అధికారులు వారికి హెల్త్ కార్డులు వాళ్ళ సంవత్సరాల డీఏలు పెంచాలని డిమాండ్ చేశారు.

## శబరిమలకు మహాపాదయాత్ర

**కాలినడకన బయలుదేరిన అయ్యప్ప భక్తుడు విజయ్ గురు స్వామి..**

**అభినందనలు తెలిపిన శ్రీ ధర్మశాస్త్ర భజన మండలి ఆర్ కే రాజు,**

**అయ్యప్ప స్వాములు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

అయ్యప్ప స్వామి దీక్ష తీసుకొని కేరళలోని శబరిమల యాత్రకి కాలినడక న బయలుదేరారు ఓ భక్తుడు. 21వ సారి అయ్యప్ప మాల వేసుకుని సందర్భంగా పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ ఇంద్ర గాంధీపురం కు చెందిన విజయ్, శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో సనత్ నగర్ అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేదమంత్రోత్సవాల నిర్వహించి స్వామీ ఇరుముడి కట్టారు. అనంతరం ఫతేనగర్ శివాలయంలో అన్నప్రసాదం స్వీకరించి, ఉదయం సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయం వరకు మహా పాదయాత్ర ప్రారంభించారు. సందర్భంగా విజయ స్వామి మాట్లాడుతూ సుమారు 1300 కిలోమీటర్ల పాదయాత్ర 38 రోజులు పాటు కొనసాగుతుందని తెలిపారు. రోజుకు 30 నుంచి 35 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ అయ్యప్ప స్వామి దేవాలయం ఏలిజాల యాదగిరి గురుస్వామి, శ్రీ ధర్మశాస్త్ర భజన మండలి ఆర్ కే రాజు గురు స్వామి, శ్రవణ్ స్వామి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..



# దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు...

**దేవాలయాల నిర్మాణాలు చేపట్టడం బృహత్కర కార్యక్రమం..**

**ఆలయ నిర్మాణం కోసం తన వంతు**

**సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి..**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**

టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్ పల్లి

పవిత్రమైన దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలుగా వెలుగొందుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు.వెంకటేశ్వర నగర్‌లో గల శ్రీ అభయాంజనేయ స్వామి సమేత శ్రీ కోదండరామాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శుక్రవారం దేవాలయాన్ని దర్శించి ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణా లను చేపట్టడం బృహత్కర కార్యక్రమం అన్నారు. శ్రీ కోదండ రామస్వామి ఆలయ నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కె. పి. రాములు సాగర్,గౌరవాధ్యక్షులు వెంకట్ స్వామి సాగర్ అధ్యక్షుడు జె. సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శి చింతకాయల హనుమంతరావు (అనిల్),కోశాధికారి, కె. లక్ష్మణ్,. జి.సంజీవరెడ్డి, కె. పి. రామ్ సాగర్, వేముల ఆంజనేయులు, జి. యన్. రెడ్డి, వై. హరినాథ్, ఆర్. కె. దయాసాగర్, ఎన్. గంగాధర్ సాగర్,చంద్రమోహన్ సాగర్,శివసాగర్,శ్రీనివాస్ సాగర్, కిషోర్ సాగర్, పాల్గొన్నారు..



## జిల్లాలో సోమవారం నాటికి అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామరావు**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

సోమవారం నాటికి జిల్లాలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఆయన ఖరీఫ్ 2025-26 సీజన్ కి సంబంధించి ధాన్యం సేకరణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతానికి జిల్లో 298 కొనుగలు కేంద్రాలు ఏర్పాటుకు ఆమోదం తెలిపామని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోని సోమవారం లోపు ప్రారంభించాలని,ఇంకా ఎక్కడైనా అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశానికి డి ఎస్ ఓ మోహన్ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ,డి సి ఓ పద్మ, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, ఏ పిడి సురేష్, ఏ డి ఎం బెనర్జీ, ఏ ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## ప్రారంభమైన మండల స్థాయి క్రీడలు




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త


చిన్న గూడూరు మండల కేంద్రంలో ఈరోజు మండల స్థాయి కబడ్డీ కోకో వాలీబాల్ అండర్ 14 17 స్థాయి బాల బాలికల ఎంపిక క్రీడోత్సవాలను మండల అభివృద్ధి అధికారి మరియు మండల విద్యాశాఖ అధికారి ప్రారంభించడం జరిగింది.ఈ క్రీడలలో చిన్నగూడూరు జయ్యారం కేజీబివి పాఠశాలల విద్యార్థులు ఈ క్రీడలలో పాల్గొని అత్యున్నతమైన ప్రతిభను కనపరిచి క్రీడాకారులు మరిపెడలో అక్టోబర్ 14 వ తారీఖున జరిగే జొన్న స్థాయి క్రీడలకు 120 మంది క్రీడాకారుల ను ఎంపిక చేయడం జరిగింది అని చిన్న గూడూరు వ్యాయామ ఉపాధ్యాయుడు జక్కి నాగేశ్వర్ జయ్యారం పాఠశాల ఉపాధ్యాయురాలు సునీత తెలియజేయడం జరిగింది


## బిజెపి వేమనపల్లి మండల అధ్యక్షుడి ఆత్మహత్య

**అధికార పార్టీ వేధింపులతోనే ఆత్మహత్య**

**బిజెపి శ్రేణుల ఆరోపణ**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





జిల్లాలోని వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షుడు ఏటా మధుకర్ (45) నీల్వాయి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది. మధుకర్ కుటుంబ సభ్యులు, బిజెపి నాయకులు తెలిపిన వివరాల ప్రకారం, సద్దుల బతుకమ్మ పండుగ రోజు మధుకర్ నీల్వాయి గ్రామంలోని కొంతమంది మహిళలను కులం పేరుతో దూషించాడని అతనిపై పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఆ అవమానాన్ని భరించలేక మధుకర్ నీల్వాయి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడాడని ఆరోపించారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడితోనే పోలీసులు మధుకర్ పై అక్రమ కేసు బనాయించారని, అధికార పార్టీ వేధింపుల మూలంగానే మధుకర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని, ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్య అని బిజెపి శ్రేణులు ఆరోపించారు. కాగా మృతుని జేబులో తన మరణానికి కారణాన్ని కారకుల పేర్లు తెలుపుతూ తెలుపుతూ సూసైడ్ నోట్ లభించిందని. ఈ సంఘటనపై పోలీసు ఉన్నతాధికారులు వెంటనే విచారణ నిర్వహించి, మధుకర్ మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని, మధుకర్ పై అక్రమ కేసు నమోదు చేసిన ఎస్ఐ ని తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ బిజెపి శ్రేణులు, మధుకర్ కుటుంబ సభ్యులు నీల్వాయి, చెన్నూరు ప్రధాన రహదారిపై బైఠాయించి, రాస్తారోకో నిర్వహించారు. న్యాయం చేస్తామని ఆందోళనకారులకు బెల్లంపల్లి రూరల్ సీఐ బన్సీలాల్, పోలీస్ ఉన్నతాధికారులు నచ్చ చెప్పినప్పటికీ ఆందోళన కొనసాగించారు. బిజెపి నేత ఆత్మహత్య నేపథ్యంలో బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ఆధ్వర్యంలో వేమనపల్లి, బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రాంతాలలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## ఆర్టీసీ ఛార్జిలను పెంచడం సరికాదు.

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

పెంచిన ఆర్ టి సి ఛార్జిలను తగ్గించాలని కోరుతూ నేడు సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద నిరసన చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొంతమంది పెట్టుబడిదారులకు కోట్లాది రూపాయలు ఇస్తూ, కోట్లాది మంది ప్రజలకు ఉపయోగపడే ఆర్ టి సి ఛార్జిలను పెంచడం అంటే ప్రభుత్వాలు ఉన్నవాళ్లకు ప్రజల నుండి వసులు చేసి పెట్టుబడిదారులకు పంచడానికే ఉన్నాయని,ఇది తెలుసుకోలేని ప్రజలు బూర్జువా పార్టీలకు ఓట్లు వెయ్యడం ద్వారా ఇలాంటి కష్టాలు వస్తాయని ప్రజలు వాటిని గ్రహించేంత వరకు కమ్యూనిస్టులుగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి పేద ప్రజల పై భారం పడకుండా నిర్ణయాలు తీసుకోవాలని,వెంటనే పెంచిన ఛార్జిలను తగ్గించి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్,సిపిఐ నాయకులు నర్సింహా రెడ్డి, వెంకటేష్,ఇమామ్,చంద్రయ్య,శ్రీనివాస్ చారీ,రాజు, సామెల్, యాదగిరి, నర్సింహా, చంద్రకాంత్, గురప్ప, ఆశప్ప, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది సీఐ నరసింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం శోభన బస్టాప్ సమీపంలో సుమారు 60 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి, సాయంత్రం 6 గంటల సమయం లో చనిపోయి ఉన్నాడు. మృతుని వివరాలు తెలిస్తే పోలీస్ లకు తెలియజేయాలనీ కోరారు..

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
11-10-2025
4

# కల్లుగీత వృత్తి ఉపాధికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి

**ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత వృత్తిపై ఆధారపడిన కార్మికులకు 5 వేల కోట్లు కేటాయించాలి**

**గీతన్న బంధు పేరుతో గీత కార్మికుల ఒక్కరికి 10 లక్షలు ఇవ్వాలి**

**ప్రతీ సొసైటీకి 5 ఎకరాలు ప్రభుత్వం భూమి ఇవ్వాలి**

**, కల్లుకు మార్కెట్ సౌకర్యం నీరా తాటి,ఈత ఉత్పత్తుల పరిశ్రమను త్వరగా ప్రారంభించాలి**

**తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు**




టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో నిర్వహించిన తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్రంలో కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ఐదు లక్షల కుటుంబాల ఉపాధి కోసం ప్రభుత్వం వెంటనే ₹5,000 కోట్ల నిధులను కేటాయించాలి" అని డిమాండ్ చేశారు. తరతరాలుగా ఈ వృత్తి ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల పన్నులు చెల్లిస్తున్న గీతకార్మికులు నేడు నిర్లక్ష్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "అతి ప్రమాదకరమైన ఈ వృత్తిలో పనిచేస్తున్న గీతకార్మికులకు ఎలాంటి రాజకీయ ఒత్తిడిలేకుండా సేఫ్టీ కిట్లు అందించాలి. వారిని స్వయం ఉపాధి వైపు దారితీసే బాధ్యత ప్రభుత్వానిదే" అని తెలిపారు. ప్రభుత్వ లిక్కర్ పాలసీ వలన కల్లుగీత వృత్తి రోజురోజుకు దెబ్బతింటోందని, బెల్ట్ షాపులు గీతకార్మికుల జీవనాధారాన్ని నాశనం చేస్తున్నాయని విమర్శించారు. ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమిని కేటాయించి, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలను తక్షణమే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే "గీతన్న బంధు" పేరుతో ప్రతి గీతకార్మికుడికి ₹10 లక్షల ఆర్థిక సహాయం అందించాలి, పెన్షన్‌ను ₹5,000కు పెంచాలి, మెడికల్ బోర్డు నిబంధనలను రద్దు చేయాలి, అర్హులైన వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి గీతకార్మిక కుటుంబానికి మోటార్ బైక్‌లు, సబ్సిడీ రుణాలు అందించాలని, పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా మొత్తాలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్, నూతనకల్లు మండల కార్యదర్శి బత్తుల జనార్ధన్, మద్దిరాల మండల అధ్యక్షులు ఆకుల రమేష్, అనంతుల చంద్రయ్య, మాజీ ఎంపీపీ గుండ గాని రాములు, తునికి సాయిలు, పులుసు వెంకట్ నారాయణ గౌడ్, చిర్రా నరేష్, జలగం అంజయ్య, మోదిగాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి భూములను కాపాడండి

**భూకబ్జాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ నేతలు**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

గత బిఆర్ఎస్ పార్టీ వ్యవహరించిన తీరు గానే ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కొంత మంది నాయకులు సింగరేణి భూములను కబ్జా చేస్తున్నారని, సింగరేణి భూములను కాపాడాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణి సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు గొడిసెల శ్రీహరి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరేటి రాజన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ సింగ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలోని బెల్లంపల్లి పట్టణం నడి మధ్యలో ఉన్న సింగరేణికి సంబంధించిన విలువైన భూములను గత ప్రభుత్వం హయాంలో కొంతమంది రాజకీయ పలుకుబడితో కబ్జా చెయ్యాగా,అదే విధానం ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం కొనసాగుతూ, పట్టణంలో మూసీ వేయబడిన సౌత్ క్రాస్ కట్ మైన్ చుట్టూ గల సింగరేణికి చెందిన కోట్లాది రూపాయల విలువైన స్థలాలను కొంత మంది కాంగ్రెస్ నాయకులు ఆక్రమించారని ఆరోపించారు. రాజకీయ పలుకుబడితో కొంతమంది వ్యక్తులు సింగరేణి స్థలాలను కబ్జాలు చేస్తూ, కోట్లాది రూపాయల సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. గతంలో సింగరేణి అధికారులు, సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం వలననే నేడు మధ్యలో ఉన్న సింగరేణి స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఇటీవల ఆ స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నాన్ని సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోగా, మరల రాత్రికి రాత్రే దేవుడి పేరిట గద్దెలు నిర్మించి, నూతన భూ ఆక్రమణకు ఆక్రమదారులు తెరలేపారని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆక్రమదారులకు అండగా ఉండటం సరైనది కాదని సూచించారు. ఈ సింగరేణి ఖాళీ స్థలాలకు ఆక్రమించక ముందే ఆ స్థలాలను ఇల్లు లేని పేద ప్రజలకు, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు, సింగరేణిలో అకారణంగా డిస్మిస్ అయిన కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు, కార్మిక సంఘాల కార్యాలయాల నిర్వహణకు కేటాయించాలని డిమాండ్ చేశారు. దీనిపై బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, సింగరేణి అధికారులు, ప్రభుత్వాధికారులు చర్యలు తీసుకోని, సింగరేణి ఆస్తులను కాపాడాలని డిమాండ్ చేశారు. భూ ఆక్రమలు ఆపకుంటే ప్రజా పోరాటాలు తప్పవని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో జరిగే అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు, అక్రమ దందాలను సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక, వివిధ ప్రజాసంఘాలను కలుపుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎల్తూరి శంకర్, సదానందం, కిషోర్ లు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ పై చేసిన ఆరోపణలు నిరూపించాలి

**వివేక్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం**

**యువజన కాంగ్రెస్ నేతలు**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

చెన్నూరు పట్టణంలో రవికుమార్ అనే వ్యక్తి కాంగ్రెస్ కార్యకర్తగా చెప్పుకుంటూ రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పై చేసిన ఆరోపణలను నిరూపించాలని, యువజన కాంగ్రెస్ మాజీ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు సట్ల సంతోష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆకారం రమేష్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, చెన్నూరు పట్టణంలో రవికుమార్ మంత్రి వివేక్, ఆయన కుటుంబంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజల కోరిక మేరకే మంత్రి వివేక్ కాంగ్రెస్ లోకి వచ్చారని, అనంతరం జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకుడు బాల్క సుమన్ ను చిత్తుగా ఓడించారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ, నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా శ్రేయస్సు కొరకు మంత్రి వివేక్ పని చేస్తున్నారన్నారు. నిష్పక్షపాతంగా పనిచేస్తూ, నియోజకవర్గంలో అక్రమ దందాలను అరికడుతూ, యువకులకు ఉపాధి అవకాశాల కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో వివేక్ కుటుంబం హయాంలోనే చెన్నూరు నియోజకవర్గం లో రోడ్లు అభివృద్ధి చెందాయని, జైపూర్ లో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి వివేక్ ను, ఆయన కుటుంబ సభ్యులను కొంతమంది బీఆర్ఎస్ నేతలతో కుమ్మక్కై, మంత్రి వివేక్ కు మచ్చ తేవాలని ప్రయత్నిస్తే సహించమని స్పష్టం చేశారు. దీనికి సరైన రీతిలో జవాబు చెబుతామని తెలిపారు. కొంతమంది రాజకీయ నాయకులను, అధికారులు బ్లాక్మెయిల్ చేస్తూ పబ్బం గడుపుతున్నారని, రవికుమార్ మంత్రి వివేక్, ఆయన కుటుంబంపై చేసిన ఆరోపణలు నిరూపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ లోనే ఉంటూ కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేయాలని చేస్తున్నారని, ఇటువంటి చర్యలు యువజన కాంగ్రెస్ నేతలు సహించరని తెలిపారు. రవికుమార్ కు కాంగ్రెస్ లో సభ్యత్వం అనేదే లేదని స్పష్టం చేశారు. ఆయన గతంలో బిఆర్ఎస్ లో పనిచేసి, కాంగ్రెస్ లో చేరాడని, నేటికీ బిఆర్ఎస్ నేతకు అనుచరుడిగా కాంగ్రెస్ లో కొనసాగుతూ, కాంగ్రెస్ పార్టీకి మచ్చ తెస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో రాష్ట్రంలో వివేక్ చేరికతోనే కాంగ్రెస్ పార్టీకి బలోపేతం అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోత్కు ఉదయ్, యువజన కాంగ్రెస్ నాయకులు ముదారపు శేఖర్, రాయబారపు కిరణ్, ఎండి జావిద్ ఖాన్, చిప్పకుర్తి శశిధర్, కత్తి రమేష్, ఎండి సాజిద్, రాజేష్, మధుకర్, సూరజ్, అజయ్, వేణు, బాబి మహేష్ లు పాల్గొన్నారు.

# చర్చి సిలువ ధ్వంసం చేసిన ప్రాంతాన్ని పరిశీలించిన తహసిల్దార్ రమాదేవి




టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

మండల పరిధిలోని గోవిందపురం (ఎల్) గ్రామంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీ సాయంతో చర్చి సిలువను కూల్చివేసి ఎన్ఎస్పీ కాలువలో పడేశారు. ఈ ఘటనతో గ్రామంలో కలకలం రేగింది. సమాచారం అందుకున్న తహశీల్దార్ మద్దెల రమాదేవి, శుక్రవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించి, బాధితుడు కొత్తపల్లి రాంబాబు నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పంచనామా చేసి సిలువను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి బాధితులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే ఉద్యోగి ఖాదర్ బాబు అనుమానాస్పద మృతి



టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

మండల పరిధిలోని బోనకల్ రైల్వే కోటర్స్ లోని షేక్ ఖాదర్ బాబు తండ్రి మస్తా న్వలి వయసు 35 సంవత్సరాలు, ముస్లిం రైల్వే ఉద్యోగి, 15 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారు. వైవాహిక సమస్యల కారణంగా భార్య భర్తలు 13 సంవత్సరాల క్రితం విడ విడ గా నివసిస్తున్నారు ఖాదర్ బాబ కి ఒక కుమారుడు, తన కుటుంబ సమస్యల కారణంగా మద్యానికి బాని సయ్యాడు .రైల్వే క్వార్టర్స్ నందు ఒక్కడే నివాని స్తున్నాడు శుక్రవారం ఉదయం దుర్వాసన వస్తుందని ,పక్క క్వార్టర్స్ వారు చూసి సమాచారం ఇవ్వగా అతని తండ్రి పోలీస్ స్టేషన్‌కి వచ్చి తన కుమారుడు కుటుంబ సమస్యలు వల్ల మద్యానికి బానిస ఆయి తాగిన మైకంలో కిందపడటం వల్ల కాని మరేదైనా అనారోగ్య సమస్యలు వల్ల మరణించి ఉంటాడని అతని మరణం పై ఎలాంటి అనుమానం లేదు అని పిటిషన్ ఇవ్వగా cr. no213/25 u/s 194 BNSS FIR . నమోదు చేసినట్లు ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు.

# విద్యార్థుల విద్యా సరళి పై తల్లిదండ్రుల సమావేశం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో పాఠశాల ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ తల్లిదండ్రుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. కేంద్రీయ విద్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థుల చదువులకు అభివృద్ధి కై ప్రత్యేక దృష్టి సారిస్తుందని ప్రిన్సిపాల్ అన్నారు. 1 వ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థుల ప్రతిభా పాటవాలను, హాఫ్ ఇయర్లీ పరీక్షల ఫలితాలను, విద్యార్థి యొక్క ప్రగతి, ప్రవర్తన, సమగ్ర సమగ్ర నివేదిక తెలుపుతూ మున్సిపల్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో వారితో మాట్లాడారు. నిరంతరం తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేకంగా నిఘా ఉంచాలని కోరారు. ఈ సమావేశానికి విద్యార్థులకు తల్లి దండ్రులు ఆయా గ్రామాల నుంచి వచ్చారని ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ తెలిపారు.ఎనిమిది(8) వ పి.యం. పోషన్ మా స్వస్థా నారి శశక్తా పరివార్ అభియాన్ కార్యక్రమాలను పాఠశాల లో కార్యక్రమం నిర్వహించారు.. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 15 (2025) వరకు పి.యం. పోషణ్ మా కార్యక్రమాలు ఉంటాయని ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై వెంకన్న

**ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టీప్పర్ ను పట్టుకున్న పోలీస్ సిబ్బంది**

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్






బోనకల్ మండలం చొప్పకట్లపాలెం వాటర్ట్యాంక్ సమీపంలో పోలీసులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఒక టిప్పర్‌ను పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న లిలిభరత్ బెంజ్ టిప్పర్ (నంబర్ TS09 UE 3000) ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు పంచనామా నిర్వహించి, నలుగురిపై కేసు నమోదు చేశారు. టిప్పర్ డ్రైవర్ కాట్రల ఉపేందర్, గోపి (పాండురేగ్లపల్లి), టిప్పర్ యజమాని ముక్తవరపు శిఖామణి, బుంగా రాంబాబు (అల్లపాడు)లపై క్రైమ్ నంబర్ 212/2025, U/S 318(4) చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. ఇసుకను అనధికారంగా రవాణా చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "ఇసుక అక్రమ రవాణా అంటే ప్రభుత్వ ఆదాయానికి నష్టం, పర్యావరణానికి హాని. ఎవరైనా ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎవరికీ ఉపేక్ష ఉండదు" అని ఎస్సై వెంకన్న స్పష్టం చేశారు.

# ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ మానసికంగా ఆరోగ్యంగా ఉండాలి

**ప్రముఖ మానసిక వైద్యా నిపుణులు డాక్టర్ విశాల్ ఆకుల**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



ప్రస్తుత యాంత్రిక జీవన విధానంలో ఆరోగ్య సూత్రాలను, పౌష్టికాహారం తో పాటు వ్యాయామాన్ని ఆచరిస్తూ మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని ప్రముఖ మానసిక వైద్యా నిపుణులు డాక్టర్ విశాల్ ఆకుల అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఆకుల ధర్మబాయ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఖలిలవాడిలో గల డాక్టర్ విశాల్ ఆల్కహాల్, డ్రగ్ డి అడిక్షన్, రిహాబిలేషన్ సెంటర్ లో మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు రోటరీ క్లబ్ నిజామాబాద్ అధ్యక్షుడు శ్యాంసుందర్ అగర్వాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ మానసిక వైద్య నిపుణులు జాతీయ సైకియాట్రిక్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ విశాల్ ఆకుల హాజరై మాట్లాడుతూ మానసిక ఆరోగ్యమే మహాబలం అని, నేటి రోజుల్లో ప్రతి మానవుడు రోజువారి దినచర్యలో కచ్చితంగా వ్యాయామం, పౌష్టికమైన ఆహారం సేవిస్తూ దినచర్యను పాటిస్తూ ముందుకెళ్లాలని, వారి చుట్టూ ఉన్న సమాజంలో ఎవరు కూడా మద్యపానం లాంటి వాటికి అలవాటు పడద్దని తెలిపారు. మానసిక ప్రశాంతతకు మనుషుల మధ్య ఉంటూ తగిన ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ అందరితో కలిసి ఉండాలని, సెల్ఫోన్ ల వినియోగం తదితర దురాలవాట్లను బహిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోవింద్ రఘువర్, కోశాధికారి జుగల్ జాజు, సభ్యులు సతీష్, రామకృష్ణ, రత్నాకర్ బాబు, పార్సి రాజేశ్వర్, జ్ఞాన ప్రకాష్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల బాన్సువాడ విద్యార్థులు, వారి సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

TIMES OF VARTHA (30-09-2025)MA_times of varha main (13-2).qxd 10/11/2025 6:31 AM Page 5



## కాంగ్రెస్ నాయకుడు నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా దత్తాత్రేయ హెూమం..

### ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్..



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్లో శివాలయంలో శుక్రవారం దత్తాత్రేయ హెూమం కాంగ్రెస్ నాయకుడు నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలునిర్వహించారు .హెూమ క్రతువులో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మహాదేవుడు, దత్తాత్రేయ కృపతో ప్రజలందరూ బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, వరహాల స్వామి, మధురి రామ్, అరుణ్, జ్యోతి,పాల్గొన్నారు.

## గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

### మండల అధ్యక్షుడిగా మద్దెల నరసయ్య గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధ(పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల గౌడ సంఘం నూతన కమిటీ శుక్రవారం ఎన్నికైంది. మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో గౌడ కులస్తులు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మద్దెల నరసయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మద్దెల నరసయ్య మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. గౌడ కులస్తుల ఐక్యత, అభివృద్ధి, సామాజిక సేవ దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో గౌడ కులస్తులు జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్, నూతనకల్ మండల కార్యదర్శి బత్తుల జనార్ధన్, మద్దిరాల మండల అధ్యక్షులు ఆకుల రమేష్, అనంతుల చంద్రయ్య, గుండగాని రాములు, తునికి సాయిలు, పులుసు వెంకట నారాయణ గౌడ్, చిర్రా నరేష్, గుండగాని సందీప్, గుండగాని కొమురెల్లి, జలగం అంజయ్య, గుండగాని మల్లయ్య, గోపగాని సోమయ్య, వెంకటయ్య, గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన జిల్లా అధికారులు

### ద్వాదశ దినకర్మలో పాల్గొన్న సీ.ఎం

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు ఆర్. భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీనర్సమ్మ గత నెల 29న స్వర్గస్తులు అవగా, శుక్రవారం నిజామాబాద్ లో నిర్వహించిన ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నిజామాబాద్ చేరుకున్న సీ.ఎంను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్ద కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఇతర జిల్లా అధికారులు పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అక్కడి నుంచి పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య కాన్వాయ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోర్గాం (పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ కు చేరుకుని ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన సీ.ఎం రేవంత్ రెడ్డి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సీ.ఎం తో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, అధికారులు, అనధికార ప్రముఖులు, ఆయా పార్టీల నాయకులు ద్వాదశ దినకర్మలో పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి కాన్వాయ్ ద్వారా కలెక్టరేట్ కు చేరుకుని, హెలికాప్టర్ లో హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అయ్యారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయగా, విస్తృత స్థాయిలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పెన్షనర్ల నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

పెన్షనర్ల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్షతను ప్రదర్శిస్తూ వారి ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నాయని, ఆంక్షలు విధిస్తున్నాయని శుక్రవారం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ సివిల్ పెన్షనర్లు పెద్ద ఎత్తున పెన్షనర్ భవన్ ఎదుట నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు మాట్లాడుతూ కేంద్రం ఇటీవల తీసుకొచ్చిన చట్టం మూలంగా పెన్షనర్లు ఇకపై పే రివిజన్, డిఏ, తదితర ఆర్థిక ప్రయోజనాలకు దూరం అవుతారని, ఇది సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధమని ఆయన అన్నారు. పోస్టల్ పెన్షనర్ల సంఘం నాయకులు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సకాలంలో డిఏలు విడుదల చేయక 40 సంవత్సరాలు పాటు ప్రజలకు సేవలు అందించిన వారిపట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించటం సరైనది కాదని అన్నారు.



బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల నాయకులు ఈ వి ఎల్ నారాయణ మాట్లాడుతూ నగదు రహిత వైద్యానికి ప్రభుత్వం ఒప్పుకొని కానీ అమలకు మాత్రం చొరవ చూపించటం లేదని అన్నారు. ఈ నిరసనలో శిల్ప హనుమాన్లు, హుస్సేన్, సాంబశివరావు, బన్సీలాల్, పురుషోత్తం, రాధా కిషన్, లింగయ్య, జగదీష్ తదితరులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం పలికిన టీఎన్జీవోస్

### ఎంప్లాయిస్ జేఏసీ తరపున సమస్యలు పరిష్కరించాలని వినతి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లా కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి, పట్టుదీక్ష వస్త్రంతో సన్మానించి, పూల బొకే అందజేసి, సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ నాయకత్వంలో జిల్లా ఉద్యోగుల సమస్యల పై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రెవెన్యూ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎల్. రమన్ రెడ్డి, రెవెన్యూ ఫోరం జిల్లా సహాధ్యక్షుడు శ్రీనివాస్ రావు, టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, ఇందిర, శ్రీవేణి, విజయలక్ష్మి, సునీల్, స్వామి, మారుతి, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షుడు శశికాంత్ రెడ్డి, సలహాదారుల వనమాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాతృమూర్తి ద్వాదశ దినకర్మలో సిఎం రేవంత్ రెడ్డి

### పూలమాల వేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యుడు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీ నరసమ్మ ద్వార దశదినకర్మ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ బోర్గాం (పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించారు. హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నిజామాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రిని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్ద జిల్లా పోలీసు అధికారులు పటిష్ఠ బందోబస్తు మధ్య ఆహ్వానించారు. అనంతరం కాన్వాయ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమారెడ్డి కన్వెన్షన్ హాల్కు చేరుకుని ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాతృమూర్తి ద్వాదశ దినకర్మ వేదికకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి భూపతి రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భూపతి రెడ్డి మాతృమూర్తికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రితో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మొహమ్మద్ అలీ షబ్బీర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్, రాష్ట్ర ఖజానా అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్,



డీసీసీ అధ్యక్షుడు మానల మోహన్ రెడ్డి, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, ఎఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మాజీ ఐసీడీఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, ఉమ్మాజీ నరేష్, నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

### టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షుడు కే. సూర్యం

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ సమావేశం కోటగల్లిలోని శ్రామిక భవన్ లో జరిగింది. అనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో టీయుసీఐ రాష్ట్ర అధ్యక్షుడు కే. సూర్యం మాట్లాడుతూ హైకోర్టు తీర్పుతో ఎన్నికల నోటిఫికేషన్ ను వాయిదా వేసిన ప్రభుత్వాలు, ఉద్యోగ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును ఇప్పటికీ అమలు చేయకపోవడం పాలకుల ద్వంద నీతిని తెలియజేస్తుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయించాల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వానిదని, అమలు చేయాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదన్నారు. దేశంలో, రాష్ట్రంలో సంఘటిత, అసంఘటిత కార్మికులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. అతి తక్కువ వేతనాలు కూడా నెలల తరబడి జీతాలు పెండింగులో పెట్టడం కార్మికులను హింసించడమే అవుతుందన్నారు. ఈ.ఎస్.ఐ, పి.ఎఫ్, ఇతర ఇన్సూరెన్స్ సౌకర్యాలు కూడా కార్మికులకు సక్రమంగా అమలు కాకపోవడం అన్యాయమన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్, యూనివర్సిటీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్, మున్సిపల్, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, హాస్పిటల్, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం కార్మికులు, ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందిని ప్రభుత్వం, ఏజెన్సీల కాంట్రాక్టర్లు తక్కువ వేతనాలు ఇస్తూ, పని భారం పెంచి తీవ్ర మానసిక వేదనకు గురిచేస్తున్నారన్నారు. అవుట్సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేసి, ప్రభుత్వమే వేతనాలు ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రక్షాళన చేయాలన్నారు. ఆటో, హమాలీ కార్మికులకు సామాజిక భద్రతను కల్పించాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టీయుసీఐ ఆల్ ఇండియా ఉపాధ్యక్షుడు వి. కృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. నరేందర్, ఎం. సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. వెంకన్న, డి. రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లేష్, జిల్లా కోశాధికారి పి. సాయరెడ్డి, జిల్లా నాయకులు మురళి, కిరణ్, లింగం, గంగాధర్, మక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## "జిల్లా సమస్యలు పరిష్కరించండి"

### సీఎంను వినతిలో కోరిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు పైడి రాకేష్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, ఇద్దరు ప్రధాన కార్యదర్శులతో కూడిన బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఇటీవల నిజామాబాదులో నిర్వహించిన ఆర్ఓబి వద్ద ధర్నాలో ప్రధానమంత్రి నిధులతో ఆమోదం పొందిన పనులు ఆలస్యమవుతున్నాయని, జిల్లాలో అభివృద్ధి స్తబ్దత చెందిందని బీజేపీ నేతలు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నా తరువాత ముఖ్యమంత్రిని అడ్డుకుంటామని ప్రకటించడంతో ప్రభుత్వం చర్చలకు సిద్ధమై 5 మంది ప్రతినిధి బృందానికి సమావేశ అనుమతి ఇచ్చింది. సమావేశంలో నేతలు జిల్లాలోని ప్రధాన సమస్యలను వివరించారు. ముఖ్యంగా మాధవనగర్, బోధన్, ఆర్మూర్ ఆర్ఓబి ల నిర్మాణం తక్షణం ప్రారంభించాల్సిన అవసరం ఉందని సూచించారు. భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి తక్షణ సహాయం అందించడానికి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిస్థితి దారుణంగా ఉందని, కట్టడం పూర్తయినా అందజేయకపోవడం వల్ల ప్రజలు కష్టాల్లో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ నిజామాబాదు జిల్లా అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. జిల్లా ముఖద్వారం అయిన మాధవనగర్ రైల్వే బ్రిడ్జ ప్రాంతం పూర్తిగా దెబ్బతిందన్నారు. వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పాడైపోతున్నా ప్రభుత్వం కనీసం విచారణకు కూడా రాలేదని, ప్రజల సమస్యలను పట్టించుకోని ఈ ప్రభుత్వం మీద బీజేపీ తీవ్రంగా పోరాటం చేస్తుందన్నారు. జిల్లా ప్రజల కోసం మేము ఎప్పుడూ రోడ్డుపైనే ఉన్నామని, మాకు రాజకీయ లాభం కాదు, ప్రజా ప్రయోజనం ముఖ్యం. రైతు, కూలీ, నిరుపేదలకు న్యాయం జరగకపోతే భారీ స్థాయిలో బీజేపీ ఆందోళనలు, ధర్నాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాం అన్నారు. నిజామాబాద్ ను అభివృద్ధి పథంలోకి తీసుకురావడం బీజేపీ బాధ్యతగా భావిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా సమస్యలను సమగ్రంగా వివరించారు.

TIMES OF VARTHA (30-09-2025)MA_times of varha main (13-2).qxd 10/11/2025 6:31 AM Page 6



# బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

**అసెంబ్లీ తీర్మానాన్ని పార్లమెంట్ చట్టం చేయాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు కోసం తెచ్చిన జీవో నెంబర్ 9ని, స్థానిక ఎన్నికలను నిలుపుదల చేస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ కు ప్రధానంగా బిజెపి వైఖరి కారణమని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు అన్నారు. గత ఫిబ్రవరిలో రాష్ట్ర అసెంబ్లీలో 42% బిసి రిజర్వేషన్లు అమలు జరపాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ. ఒక ముందే రాష్ట్రంలో బీసీ జనాభా లెక్కలను సర్వే చేసి నిర్ణయించి దానికి అనుగుణంగా రిజర్వేషన్లను నిర్ణయించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం తమ రాజకీయ విధానంలో భాగంగా బిజెపి ఇతర ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలలో వారు నిర్ణయాలను అమలు జరపటంలో నిర్లక్ష్యం వహించడం జరుగుతుందని, భాగంగానే రాష్ట్ర అసెంబ్లీ తీర్మానాన్ని రాష్ట్రపతి ఆమోదం పొందకుండా కాలయాపన చేస్తూ తెలంగాణలో బీసీ రిజర్వేషన్లను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా 50% రిజర్వేషన్ల కోటాను ఎత్తివేస్తూ అసెంబ్లీ తీర్మానాన్ని రాష్ట్ర గవర్నర్కు పంపిన దాన్ని కూడా ఆమోదింప చేయకుండా తెలంగాణ పట్ల బిజెపి కక్ష సాధిస్తుందని, ఈ రాష్ట్రం నుంచి ప్రధానంగా నిజాంబాద్ జిల్లా నుంచి ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ గాని కేంద్ర మంత్రులుగా ఉన్న జి. కిషన్ రెడ్డి గానీ, బండి సంజయ్ గాని ప్రభుత్వాన్ని ఒప్పించి బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదింప చేయకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పట్టటమే పనిగా పెట్టుకున్నారని ఆయన ఆరోపించారు. ఇది పూర్తిగా ద్వంద వైఖరిని తెలియజేస్తుందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పంపిన తీర్మానాన్ని ఆమోదించి రాష్ట్ర ప్రజల కోరిక అయినటువంటి రిజర్వేషన్ల అమలును జరిగేటట్టు చూడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిజెపికి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. మెజార్టీ ప్రజల అభిప్రాయానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించటం సరైనది కాదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, జిల్లా కమిటీ సభ్యులు సుజాత తదితరులు పాల్గొన్నారు.




# పేదింటి విద్యార్థిని చదువుకు తెలంగాణ జాగృతి అండ

**ఫీజు చెల్లించేందుకు ముందుకు వచ్చిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



పేదింటి విశ్వకర్మ కార్మిక కుటుంబానికి తెలంగాణ జాగృతి అండగా నిలిచింది. హైదరాబాద్ లోని ముషీరాబాద్ కు చెందిన శామీర్ పేట నరేంద్రాచారి, స్వప్న దంపతుల కుమార్తె ఆశ్రిత మల్లారెడ్డి టెక్నికల్ క్యాంపస్ లో ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో సీటు సాధించారు. రెక్కల కష్టంపై బతికే నరేంద్రాచారి హఠాన్మరణం పాలవడంతో బిడ్డ చదువు అగమ్యగోచరంగా మారింది. విద్యార్థిని తల్లి స్వప్నకు కుమార్తె కాలేజీ ఫీజు చెల్లించడం భారమైంది. ఈ నేపథ్యంలో విశ్వకర్మ టీవీ చానల్ నిర్వాహకుడు నర్సింహా చారిని సంప్రదించగా ఆయన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ఆశ్రిత పరిస్థితిని వివరించారు. ఆమె ముందుకు వచ్చి ఆశ్రిత ఫీజు చెల్లిస్తానని భరోసానిచ్చారు. మొదటి సంవత్సరం ఫీజు మొత్తాన్ని శుక్రవారం ఆశ్రిత, ఆమె తల్లి స్వప్నకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# సహా చట్టం పై అవగాహన కలిగి ఉండాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సమాచార హక్కు చట్టం ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత, జవాబుదారి తనాన్ని పెంపొందించే లక్ష్యంతో రూపొందించడం జరిగిందని, ఈ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని ఎంపిడివో శ్రీనివాస్, తహసీల్దార్ శశి భూషణ్ అన్నారు. అక్టోబర్ 5 నుంచి 12 వరకు ఆర్టీఐ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం సాలురా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో గల ఎంపిడివో కార్యాలయంలో పలు శాఖల అధికారులకు సహా చట్టంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో, తహసీల్దార్ లు మాట్లాడుతూ.. పౌరులకు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం వారు అడిగిన సమాచారాన్ని నిబంధనల ప్రకారం ఇవ్వడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఆయా శాఖల నుంచి తమకు కావలసిన సమాచారాన్ని పొందడం పౌరుల హక్కుగా చెప్పారు. ప్రజలు అడిగిన దాని ప్రకారం సమాచారాన్ని కచ్చితంగా ఇవ్వడం అధికారుల బాధ్యతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

**నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఐడిఓసి లోని హెలిపాడ్ వద్ద నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. నగరంలో శిథిలావస్థలో ఉన్న బస్టాండ్ ను ఆధునిక హంగులతో పునర్నిర్మించాలని, ఆధునిక సౌకర్యాలు వేటింగ్ హాల్, డిజిటల్ స్క్రీన్, పార్కింగ్, సెక్యూరిటీ వంటి సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రం అందించారు. నియోజకవర్గనికి ఇంటిగ్రెటెడ్ స్కూల్ మంజూరు చేయాలనీ, నియోజకవర్గనికి రావలిసిన సీడీఫ్ ఫండ్ విడుదల చేయాలనీ, సీడీఫ్ తో పాటు స్పెషల్ ఫండ్ వంద కోట్లు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజురు చేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందించారు.




# లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతపరచాలి

**నిజామాబాద్ రీజియన్ చైర్మెన్ ఉదయ సూర్యభగవాన్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతపరచాలని, సేవే లక్షంగా లయన్స్ క్లబ్ లు ముందుకు సాగుతున్నాయని లయన్స్ నిజామాబాద్ రీజియన్ చైర్మెన్ ఉదయ సూర్యభగవాన్ అన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ నిజామాబాదు రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారుల సమావేశం శుక్రవారం నిజామాబాదు నగరంలోని సందీప్ గార్డెన్స్ లో జరిగింది. ఈ సమావేశానికి రీజియన్ చైర్మెన్ ఉదయ సూర్యభగవాన్ ముఖ్యాతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాదు రీజియన్ పరిదిలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శుభారంబ్ పేరిట ఒకే రోజు 85 సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృత పర్చాలని ఈ సందర్భంగా ఆయన లయన్స్ పీఎస్టీలకు సూచించారు. లయన్స్ జిల్లా కార్యదర్శి డి. యాదగిరి, అదనపు కోశాధికారి పి. లక్ష్మినారాయణ, రీజియన్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, రీజియన్ పీఆర్వో చింతల గంగాదాస్, జోన్ చైర్మెన్లు దారం భూమన్న, బొబ్బ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుదారుకు నిర్ణీత సమయంలో సమాచారం ఇచ్చే విధంగా చూడాలి

**నిజామాబాద్ నార్త్ తహశీల్దార్ భూలోకం విజయ్ కాంత్ రావ్**

టైమ్స్ ఆఫ్ వార్త-నిజామాబాద్ సిటీ

తహశీల్దార్ కార్యాలయం నిజామాబాద్ నార్త్లో సమాచార హక్కు చట్టం 2005 వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిజామాబాద్ నార్త్ తహశీల్దార్ భూలోకం విజయ్ కాంత్ రావ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి దాన్ని ప్రాధాన్యత గురించి వివరించారు. సమాచార హక్కు చట్టం ప్రకారం పి ఐ ఓ, ఎ పి ఐ ఓ పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుదారుకు నిర్ణీత సమయంలో సమాచారం ఇచ్చే విధంగా చూడాలని అన్నారు. చట్టం పైన ఉద్యోగులందరికీ పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్త్ మండల గిర్దావర్ లు ప్రభాకర్, శామ్యూల్, సీనియర్ సహాయకులు లత, సంబంధిత సెక్షన్ సహాయకులు శ్రీలేఖ, సిబ్బంది పాల్గొన్నారు.




# తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ను కలిసిన ఎన్ఎస్యుఐ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ డిచ్పల్లి



డిచ్పల్లి లోని తెలంగాణ విశ్వవిద్యాలయ ఉపకులపతి యాదగిరి రావును ఎన్ ఎస్ యు ఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ విశ్వవిద్యాలయ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం, ప్రస్తుత అధ్యక్షుడు చౌదరపల్లి మహేష్ ఆధ్వర్యంలో వైస్ ఛాన్సలర్ యాదగిరి రావును సన్మానించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించిన విషయాలు చర్చించారు.

# తెలంగాణ ప్రజల గుండెల్లో, తెలుగు సాహిత్య కేదారాల్లో దాశరథి నెలవై ఉంటాడు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

దాశరథి కృష్ణమాచార్యులు ప్రజాకవిగా సూర్యచంద్రులు తారలు ఉన్నంతవరకు తెలంగాణ ప్రజల గుండెల్లో,హోతెలుగు సాహిత్య కేదారాలలో నెలవై ఉంటాడని ప్రముఖ కవి సారంగాపూర్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ఘనపురం దేవేందర్ అన్నారు. దాశరథి స్మృతి కేంద్రం ఈ ఖిల్లా జైలు అని ఆయన వివరించారు. ఆయన, ఉపాధ్యాయులు డాక్టర్నే క్షేత్రత్ర పర్యటనలో భాగంగా 10వ తరగతి విద్యార్థులను దాశరథి కృష్ణమాచార్యులు వట్టి కోట ఆల్వార్ స్వామి శిక్ష అనుభవించిన నిజామాబాద్ జిల్లా జైలుకు సందర్శనార్థం తీసుకువెళ్లారు. విద్యార్థులకు డాక్టర్ దాశరథి, వట్టి కోట జైలు అనుభవాలను వివరించారు. నా తెలంగాణ కోటి రత్నాల వీణ అనే నినాదం ఆవిర్భవించిన నేపథ్యాన్ని తెలియజేశారు. తెలంగాణ ఉద్యమంలో వారి పాత్రను సోదాహరణంగా తెలియజేశారు. విద్యార్థులు దాశరథి రాసిన పద్యాలను వినిపించి నివాళి అర్పించారు. మరో తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ సుంకరి గంగాధర్ దాశరథి జీవిత విశేషాల తెలియజేసారు. 10వ తరగతిలో వీర తెలంగాణ పాఠం రచించిన దాశరథి స్మృతులను ప్రత్యక్షంగా తెలియజేయడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో శ్రీలత, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.



# "సమాజంలో సెల్ఫోన్ అందరికీ సమస్యగా మారింది"

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఉదయభాస్కర రావు**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




నేటి సమాజంలో సెల్ఫోన్ వినియోగం అందరికీ ఒక సమస్యగా మారిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఉదయభాస్కర రావు అన్నారు. శుక్రవారం నిజామాబాద్ నగరంలోని జిల్లా కేంద్రంలో గల జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశ మందిరంలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఉదయభాస్కర రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సెల్ఫోన్ అనేది అందరికీ సమస్యగా మారిందని, ఫోనులో నెగిటివ్ కాంటెంట్ చూస్తే మెదడు నెగిటివ్ గా మారుతుందని, పాజిటివ్ కాంటెంట్ చూస్తే మెదడు పాజిటివ్ గా మారుతుందని ఆయన చెప్పారు. ముఖ్యంగా పిల్లలలో సెల్ఫోన్ ప్రభావం అధికంగా ఉందని, వారికి మానసిక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. కావున తల్లిదండ్రులు వారి సమస్య ప్రారంభ దశలోనే డాక్టర్లకు చూయించి వారికి చికిత్స చేయించాలని ఆయన కోరారు. అదేవిధంగా మహిళా సెక్స్ వర్కర్లకు వృత్తిపరంగా ఎన్నో సమస్యలు ఎదురవుతుంటాయని, వారికి అండగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిలుస్తుందని, మహిళా సెక్స్ వర్కర్లకు సుమారు 250 మందికి ప్రతినెల ఉచితంగా ఆరు కిలోల బియ్యాన్ని అందిస్తున్నామన్నారు. అదేవిధంగా మానసిక వికలాంగుల పిల్లలు సమాజంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటుంటారని, వారిని సరైన సమయంలో మానసిక వైద్య నిపుణులకు చూయించి వారికి కావాల్సిన చికిత్సను పొంది వారి భవిష్యత్తు కోసం అవసరమైన సేవలను పొందాలన్నారు.

**సమాజానికి మానసిక ఆరోగ్యం అవసరం... డాక్టర్ ఆకుల విశాల్**

ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ విశాల్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం అనేది నేటి సమాజంలో అందరికీ అవసరమే అన్నారు. మానసిక సమస్య చిన్నగా ఉన్నప్పుడే దానిని అశ్రద్ధ చేయకుండా వైద్య నిపుణుల సహాయాన్ని తీసుకొని పూర్తి ఆరోగ్యంగా ఉండాలన్నారు. మానసిక ఆరోగ్యం పట్ల సమాజంలో చాలా అపోహలు ఉన్నాయని, అపోహలను తొలగించుకొని ప్రత్యేక చికిత్స పొందినట్లయితే పూర్తి ఆరోగ్యంగా మారవచ్చున్నారు. నేటి సమాజంలో చాలామంది యువత కల్తీకల్లుకు బానిసై అది మానేయగానే ఫిట్స్ లాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని దీన్ని ఏదో పెద్ద వ్యాధిగా భావించకుండా త్వరగా మానసిక వైద్య నిపుణులు సంప్రదించి ఆరోగ్య సంబంధ చికిత్స, సూచనలు పొందాలన్నారు. మానసిక వికలాంగుల కోసం జిల్లాలో స్నేహ సొసైటీ చాలా కృషి చేస్తుందని వారిని ఆయన అభినందించారు. మానసిక వికలాంగులకు విద్య, వైద్య సౌకర్యాలు అందించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ, డిచ్పల్లి సిడిపిఓ జ్యోతి, స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ ఎస్. సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భానుప్రియ, అడ్వకేట్ ఆశా నారాయణ, స్నేహ టి ఐ ప్రాజెక్ట్ మేనేజర్ బాలరాజు, మానసిక వికలాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, మహిళా సెక్స్ వర్కర్లు, స్నేహ టి ఐ సిబ్బంది, ప్రత్యేక పాఠశాలల సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



టైమ్స్ ఆఫ్ వార్త since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com




# "అర్బన్ అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించండి"

## సీఎం రేవంత్ రెడ్డికి సమగ్ర ప్రణాళిక నివేదిక సమర్పించిన ఎమ్మెల్యే ధన్పాల్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా సమగ్ర ప్రణాళిక నివేదికను సమర్పించారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని ప్రధాన ప్రజా సమస్యలు, అభివృద్ధికి కావాల్సిన నిధుల పై దృష్టి సారిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమగ్ర ప్రణాళిక, అంచనాల వ్యయంతో వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక అభిలాషను ప్రతిబింబించే కింది అంశాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా హౌసింగ్ విభాగంలోని ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల మంజూరైతే మా నిజామాబాదు అర్బన్ లో ల్యాండ్ కొరత వల్ల కేవలం 1757 మాత్రమే శాంక్షన్ అయ్యాయన్నారు. మిగిలిన 1753 మంది లబ్ధిదారులకు ప్రభుత్వమే భూమిని కేటాయించి ఇళ్ల నిర్మాణం చెప్పట్టాలని కోరారు. అదేవిధంగా చంద్రశేఖర్ నగర్ కాలనిలో 4-5 ఎకరాలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో 1753 మంది లబ్ధిదారులకు ఇండ్లు ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని ప్రతిపాదనలో కోరారు. నాగారంలో డబుల్ ఇండ్ల మరమ్మతులకు గతంలో ఇచ్చిన 1.25 కోట్ల నిధులకు అదనంగా పనులు పూర్తి కావడానికి సరిపడా నిధులు మంజూరు చేయాలనీ, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి నిధుల కేటాయింపు, ఆధునిక వైద్య పరికరాల సమకూర్పు, వైద్య సిబ్బంది నియామకం గురించి ప్రస్తావిస్తూ లేఖ ద్వార కోరారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ విషయంలో ఇందూరు నగరంలో 10-12 ఎకరాల స్థలంలో ఇంటెగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి అనువుగా జీ.ఓ.లో మార్పులు చేసి అనుమతి ఇచ్చి స్కూల్ నిర్మాణం చెప్పట్టాలి అని విన్నవించారు. సీడీపీలో సుమారు రెండు సంవత్సరాలు గడుస్త ఉన్న నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల కాలేదని, త్వరితగతిన విడుదల చేయాలనీ కోరారు. ఎస్డీఎఫ్ నిధులు విషయానికొస్తే నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.10 కోట్లు రూపాయలతో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ వెంటనే కేటాయించాలి అని కోరారు. ఇకపోతే మున్సిపల్ అభివృద్ధిలో నియోగకవర్గం లోని పార్కులు, రోడ్లు మరియు జంక్షన్ అభివృద్ధి పనుల కోసం రూ.99.78 కోట్ల ప్రణాళిక సిద్ధం చేసి పనుల జాబితాను సమర్పించారు. వాటికి అవసరం అయ్యే నిధులు వెంటనే విడుదల చేయాలనీ కోరుతూ ఇందూరు నగర బస్సు స్టాండ్ లో ఆధునిక సౌకర్యాలతో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని, ఐటీ హబ్ లో ఖాళీ పోస్టులను భర్తీ చేసి లీడింగ్ లో ఉన్న నూతన కంపెనీలను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకోవాలి విన్నవించారు. నిజామాబాద్ అర్బన్ ప్రజల అభివృద్ధి కోసం ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నానని ఎమ్మెల్యే ధన్పాల్ ఆశాభావం వ్యక్తం చేశారు.



# కళాశాలలో పనులను పరిశీలించిన డి ఐ ఈ ఓ రవికుమార్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న సివిల్ మరమ్మత్తు పనులు, ఎలక్ట్రిఫికేషన్, శానిటేషన్ మరమ్మత్తు పనులను జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బుద్ధిరాజు ఆధ్వర్యంలో కళాశాలలో చేపడుతున్న సివిల్ పనులను పటిష్టంగా నిర్వహించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాలలో తరగతి గదులలో చిన్న చిన్న మరమ్మతులు, విద్యుత్ మరమ్మతు పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి అన్నారు. అదేవిధంగా సీ.ఎస్.ఐ. జూనియర్ కళాశాల, జిల్లాపరిషత్ రోడ్ లోని ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల లను జిల్లా ఇంటర్ విద్య అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు, బోధనేతర సిబ్బందితో సమావేశమై విద్యార్థుల అపార్, యుడైస్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.

# ఎడపల్లి సబ్ డివిజన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



నెలవారీ నిర్వహణ మరమ్మత్తుల నిమిత్తం నేడు ఎడపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో రెండు గంటల పాటు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ ప్రభాకర్ తెలిపారు.నేడు మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఈ విద్యుత్ సరఫరా నిలిపివేత ఉంటుందని ఆయన తెలిపారు. రెంజల్ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో,ఎడపల్లి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో,బోధన్ మండలంలోని ఊట్ పల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో,ఎరాజ్ పల్లి 33కేవీ సబ్స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ప్రతి శనివారం నిర్వహించే మరమ్మత్తుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాను రెండు గంటల పాటు నిలిపివేస్తున్నట్లు ఏడీఈ ప్రభాకర్ పేర్కొన్నారు.సాయంత్రం 5గంటల తర్వాత తిరిగి విద్యుత్ సరఫరా యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు.విద్యుత్ వినియోగ దారులు,పరిశ్రమల యాజమాన్యాలు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సైకాలజిస్ట్ కేశవ్ కుమార్‌ను సన్మానించిన లయన్స్ క్లబ్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రీజినల్ చైర్మన్ ఉదయ సూర్య భగవాన్ అధ్యక్షతన జరిగిన రీజియన్ మీటింగ్ లో" మెంటల్ వెల్నెస్ " కార్యక్రమాన్ని దాదాపుగా 300 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి విజయవంతం చేసినందుకు ప్రముఖ సైకాలజిస్ట్ టి. కేశవ కుమార్ ను ఘనంగా సన్మానించారు. వివిధ క్లబ్స్ సంబంధించిన అధ్యక్ష కార్యదర్శి కోశాధికారుల బృందం తరపున ముఖ్య అతిథి Ln. యాదగిరి ( చార్టర్ అకౌంటెంట్ మరియు ఆడిటర్), రీజియన్ అడ్వైజర్ లక్ష్మీ నారాయణ, జోన్ చైర్మన్ బి. నరసింహారావు, జోన్ చైర్మన్ దారం భూమన్న సమక్షంలో ఘనంగా సన్మానించారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న పీవీఆర్




**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**



మాక్లూర్ మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డి (పీవీఆర్) పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. సింగంపల్లి తాండాకు చెందిన శ్రీను, గుంజలి గ్రామానికి చెందిన పీవీఆర్ గ్రూప్ సభ్యుడు సన్నీ నూతన గృహప్రవేశం చేసిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దుర్గానగర్‌కు చెందిన వెంకాయమ్మ శస్త్రచికిత్స కోసం ఇటీవల రూ. 2 లక్షల 50 వేల ఎల్‌ఓసీ మంజూరు చేయించిన విషయం గుర్తుచేస్తూ, ఆమె నివాసానికి వెళ్లి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. తదుపరి వల్లభపూర్ గ్రామ కూడలిలో వహీద్ ఏర్పాటు చేసిన కేఫ్‌ను ప్రారంభించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో వినయ్‌రెడ్డితో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవిప్రకాష్, మాక్లూర్ సొసైటీ చైర్మన్ బూరోళ్ల అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మండల యువజన కమిటీ అధ్యక్షుడు వినోద్, మాజీ జెడ్పీటీసీ గోపాల్‌నాగేశ్, మాజీ సొసైటీ చైర్మన్ దయాకర్‌రావు, జైల్‌సింగ్, మాజీ సర్పంచ్‌రాజు, కృష్ణరావు, సుధాకర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓవృద్ధుడిని వెనుక నుంచి వేగంగా వచ్చిన మరో బైక్ ఢీకొట్టడంతో అతను తీవ్రంగా గాయపడి,చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.ఈ ఘటన ఎడపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని హెచ్‌పి పెట్రోల్ పంపు వద్ద చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బోధన్ మండలం,నర్సాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ ఉమర్ (68), తన టీవీఎస్ ద్విచక్ర వాహనం టిఎస్16ఎఫ్ఈ 7145 పై ఎడపల్లి నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఎడపల్లి పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోగానే,టిఎస్ 23సి 7551నెంబరు గల మరో మోటార్ సైకిల్ నిర్లక్ష్యంగా, అతివేగంగా ఓవర్‌టేక్ చేయబోయి ఉమర్ బైక్‌ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో మొహమ్మద్ ఉమర్ రోడ్డుపై పడిపోయి,తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు స్పందించి ఆయనను బోధన్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌లోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అయినప్పటికీ, గాయాల తీవ్రత ఎక్కువ కావడంతో చికిత్స పొందుతూ మొహమ్మద్ ఉమర్ గురువారం తుది శ్వాస విడిచారు. మృతుడి కుమారుడు జావెద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**




నిజామాబాద్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. ఈ నేపథ్యంలో నేడు ఉదయం శ్రావ్య గార్డెన్ లో సిబ్బందితో తమ తమ విధుల నిర్వహణ కోసం ఏ విధంగా నిర్వహించాలి అనే బ్రీఫింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సిబ్బంది తమ విధులను నిక్కచ్చిగా నిర్వహించాలని, సిబ్బందికి ఎలాంటి సమాచారం తెలిసిన త్వరితగతిన తమపై స్థాయి అధికారులకు తెలియజేయాలని, ప్రతి సిబ్బంది తమ డ్యూటీ స్థలం విడిచి ఎక్కడికి వెళ్లరాదని, అనునిత్యము సిబ్బంది అలర్ట్ గా ఉండాలన్నారు. ఈ బందోబస్తుకు 600 మంది పోలీస్ సిబ్బందితో ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ ( అడ్మిన్ ) బస్వా రెడ్డి, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, సిసిఎస్, సి టి సి, ట్రాఫిక్ ఏసీపీ లు రాజా వెంకటరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, నాగేంద్ర చారి, రాజశేఖర్, మస్తాన్ అలీ, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను అడుగడుగునా మోసం చేసిన కాంగ్రెస్

## బీజేపీ మండల అధ్యక్షుడు చందూరి హన్మాండ్లు

**టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ**



కాంగ్రెస్ పార్టీ 55 సంవత్సరాలు కేంద్రంలో అధికారం లో ఉన్నా, ఒక రోజైనా బీసీ రిజర్వేషన్ల కోసం నిజంగా పాటుపడిందా?" అని బీజేపీ మండల అధ్యక్షుడు చందూరి హన్మాండ్లు ప్రశ్నించారు. గత ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకోలేకపోవడం తమ నిర్లక్ష్యం, వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం, కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి లేమిని బట్టబయలు చేసిందన్నారు. "కాంగ్రెస్ ఓట్ల రాజకీయాలు చేస్తూ బీసీలను మోసం చేసింది. కోర్టులో సమర్థవంతంగా వాదించలేకపోవడం వల్లే ఈ పరిణామం చోటుచేసుకుంది. అంతర్గత కుమ్ములాటలు, పరస్పర విభేదాల కారణంగా బీసీల న్యాయం తారుమారైంది' అని హన్మాండ్లు విమర్శించారు. కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్‌పై మాట్లాడుతూ రాహుల్ గాంధీ చిత్తశుద్ధి లేకుండా, న్యాయపరమైన పరిశీలన లేకుండా కేవలం బీసీ ఓట్ల కోసం రాజకీయ స్టంట్ చేశారని ఆరోపించారు.తెలంగాణలో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ప్రజల ముందు క్షమాపణ చెప్పాలి. రేవంత్ రెడ్డి బీసీలను మోసం చేసి సీఎం అయ్యారు ৷ ఆయనకు నైతికంగా ఆ పదవిలో కొనసాగే హక్కు లేదన్నారు. మహారాష్ట్ర ఎన్నికల సమయంలో కులగణన పేరుతో ప్రజల ముందుకొచ్చిన రాహుల్ గాంధీ, బీహార్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన వెంటనే తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల జారీ చేయడం, పూర్తిగా ఓట్ల రాజకీయాలేనని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ తెలంగాణను రాజకీయ ప్రయోగశాలగా మార్చింది. దీని ఫలితంగా బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతోంది. బీజేపీ మాత్రం ఎల్లప్పుడూ బీసీలకు న్యాయం జరిగేలా కట్టుబడి ఉంది. 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీజేపీ నిబద్ధతతో పోరాటం కొనసాగిస్తుంది అని హన్మాండ్లు స్పష్టం చేశారు.

# కేటీఆర్, హరీష్ రావు ను కలిసిన జిల్లా ఎమ్మెల్యేలు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి హరీశ్ రావును నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఆశన్నగారి జీవన్ రెడ్డి, ఆమీర్ షకీల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని వారి నివాస గృహంలో బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమీర్ దంపతులు కలిశారు. ఇందులో భాగంగా పలు అంశాలపై చర్చించారు.

# నేడు అంతర్జాతీయ బాలికా దినోత్సవం

## కవి, లెక్చరర్ ఉమా శేషారావు వైద్య

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**






అంతర్జాతీయ బాలికా దినోత్సవం బాలికల గౌరవం, స్వాభిమానం, సమాన హక్కుల పట్ల ప్రాధాన్యతను ప్రపంచానికి చాటుతుంది. కుటుంబం నుంచే మగ పిల్లలతో పాటు ఆడ పిల్లలను కూడా తారతమ్యం లేకుండా గౌరవిస్తూ పెంచి, విద్య, స్వేచ్ఛ, ఎదుగుదలకు తోడ్పాటు, రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని ఈ దినం మనకు గుర్తు చేస్తుంది. 2011లో ఐక్యరాజ్యసమితి తీర్మానం ద్వారా 2012 అక్టోబర్ 11న మొదటిసారి అంతర్జాతీయ బాలికా దినోత్సవం జరుపుకున్నారు. బాలికల పరిరక్షణ కోసం, బాల్యవివాహాలను అరికట్టడానికి, విద్యా అవకాశాలు కల్పించడానికి, సమాన హక్కులు ఇవ్వడానికి, వారిపైజరుగుతున్న హింస, లైంగిక దాడులను నివారించడానికి ఈ దినోత్సవం ఉద్దేశించబడింది. ఈ ఏడాది (2025) దినోత్సవ ప్రధాన అంశం "నేనే నడిపే మార్పు -సంక్షోభాల ముందు వరసలో ఉన్న బాలికలు".దీని ద్వారా ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, సమాజంలో మార్పును నడిపిస్తున్నారనే సందేశాన్ని బలంగా చాటుతోంది.బాలికల రక్షణ మాత్రమే కాదు, వారు దేశాన్ని కూడా రక్షించే శక్తి అని ఆపరేషన్ సింధూర్ వంటి ఉదాహరణలు చూపిస్తున్నాయి.లాలించే చేతుల నుంచి పాలించే చేతుల వరకు,పూడిమి నుంచి గగనతలం వరకు,యుద్ధరంగం నుంచి పర్వతోహరణం వరకు ఆటైనా పాటైనా ప్రతి రంగంలోనూ బాలికలె ముందుంటున్నారు. ఎదుగుదలకు అడ్డం కాకుండా, ఆ శక్తిని శ్రద్ధగా చూసి, ప్రోత్సహిద్దాం.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

శనివారం,
11-10-2025



## ఘనంగా భువనగిరి టౌన్ సీఐ రమేష్ జన్మదిన వేడుకలు

**గర్వంగా ప్రజల సేవ చేయడమే పరమార్థం**
**నిబద్ధతకు నిలువెత్తు రూపం..**
**బాధితులకు మార్గదర్శకులు**
**భువనగిరి సీఐ రమేష్**
**జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్**
**అవేస్ చిస్తి అభినందనలు**

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి జిల్లా ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో పట్టణ సిఐ రమేష్ 42వ జన్మదిన వేడుకలను జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అవేస్ చిస్తి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించి సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్ కుమార్, జిల్లా ఎస్సి విభాగ అధ్యక్షులు దర్గాఈ హరిప్రసాద్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండి మజహార్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయం చైర్మన్ కొల్లూరి రాజు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, పట్టణ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు సిఐ రమేష్ కు పూలమాలతో శాలువా లు కప్పి, స్వీట్లను తినిపించి సి ఐ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ పోలీసుల బాధ్యతలు వైవిధ్యంగా ఉ ంటాయని, అయినప్పటికీ తమ పరిధిలో శాంతి భద్రతలను కాపాడుతూ సాధారణ ప్రజలకు రక్షణ కల్పిస్తూ, వారికి అవసరమైన సహాయం చేయడమే ప్రథమ కర్తవ్యంగా



భావిస్తానని, అంతేగాక వృత్తిపరంగా ఒత్తిడి ఉన్నప్పటికీ రాజకీయ నాయకులు, ప్రజలు అందరితో మమేకమౌతూ వారందరికి సేవలందించడం గర్వంగా భావిస్తానని సి ఐ రమేష్ అన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి మాట్లాడుతూ చారిత్రాత్మక భువనగిరి పట్టణంలో శాంతిభద్రతలను పరిరక్షించడం తో పాటు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వి ఐ తో కోరారు. పట్టణ ప్రజల ఫిర్యాదులపై సీఐ చేపట్టే సత్వర పరిష్కార మార్గాలను ఆయన ప్రశం సించారు. బాధితుల పట్ల చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను చిస్తి కొనియాడారు. పట్టణ ప్రజల పక్షాన సిఐ జన్మదినం సం దర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. భవిష్యత్తులో మీరు ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సిఐ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమానికన్న ముందు టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐ అభిమానులు, సీనియర్ పాత్రికేయులు, మీడియా మిత్రులు, రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు సిఐ రమేష్ కు షాల్వలు కప్పి బొక్కాలతో స్వీట్ లను అందించి హృదయపూర్వక శుభాకాంక్షలను తెలిపారు.



## బోర్లంలో ఘనంగా ఊరు దేవతల పండుగ..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లంగ్రామంలో గ్రామ ఊరు పెద్దకాపు ఆధ్వర్యంలో గత పూర్వీకుల నుంచి ఆనవాయితీగా వస్తున్న గ్రామ ఊరు దేవతల పండుగ శుక్రవారం నాడు ఘనంగా భాజా భజంత్రీలతో పోతరాజుల విన్యాసాలతో గ్రామంలోని ఆడపడుచులు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలు సమర్పించడం జరిగింది. గ్రామదేవతలకు నైవేద్యం సమర్పించి మేకలను కోసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతోఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు, గ్రామప్రజలు, యువకులు, యువజన సంఘ సభ్యులు, గ్రామ పురప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ఐసీడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీ మంతాలు.

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



బోధన్ పట్టణంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. గర్భిణీ మహిళలు పోషకాహారాన్ని తీసుకోవాలని సిడిపిఓ పద్మా అన్నారు. శు క్రవారం పట్టణంలోని రాకాసి పేట లో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. అప్పుడే పుట్టిన శిశు వులకు స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. సంపూర్ణ పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా గర్భిణీ మహిళలు ఆరోగ్యకరమైన శిశువుకు జన్మనిస్తారని వివరించారు. ఆడపిల్లలు పుట్టిన సందర్భాలలో వారిని కంటికి రెప్పలా చూసుకోవాలని వివరించారు. ఆడపిల్లలను చదివించాలని సూచించారు. జన్మించిన శిశువులకు ఉపయోగపడే విధంగా ఓ కిట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లు ఆసియా,రాధిక తో పాటు మహిళా సాధికార కేంద్రం కోఆర్డినేటర్ స్వప్న పాల్గొన్నారు.

## వేలాదిగా తరలి రండి..లాఫ్టర్ యోగ జాతీయ సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త–ఖమ్మం

ఖమ్మం పట్టణంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరగబోయే లాఫ్టర్ యోగ జాతీయ సదస్సుకు ప్రజలు వేలాదిగా తరలి రావాలని తెలంగాణ యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, లాఫ్టర్ యోగ సొసైటీ చైర్మన్, యోగ విద్యను కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యాంశంగా చేర్చాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన అడ్వకేట్ మరికంటి వెంకట్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సదస్సులో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, లిలిపొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ద్వారకానాథ్‌రెడ్డి, బొల్లికొండ శ్రీనివాసరావు, లిలిదక్షిణ భారత మానసిక ఆరోగ్య పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ పి. కిషన్, గురూజీ మంతెన సత్యనారాయణ రాజు, గంప నాగేశ్వర రావు, అరుణ యోగా మాత వై. రామచంద్రరావు తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్



సహా దేశవ్యాప్తంగా ఉన్న లాఫ్టర్ యోగ సేవా క్లబ్బులు, హైదరాబాద్ క్లబ్బుల అసోసియేషన్ సత్యనారాయణ, వెంకటాచారి తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సు యొక్క ప్రధాన లక్ష్యం 'హ్యాపీ భారత్, హ్యాపీ తెలుగు ప్రజలు' అనే నినాదంతో ఆనందం, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించే లిలిలాఫ్టర్ యోగలిలిను ప్రజల్లో విస్తరించడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు లాఫ్టర్ మెడిటేషన్, 'లాఫ్టర్ ఈజ్ ది బెస్ట్ టేస్టీ మెడిసిన్', మరికంటి నవ్వు (నమా) మాటలు, వెంకటన్న నవ్వు శతకం, ఉ చిత జాతీయ స్థాయి లాఫ్టర్ యోగ శిక్షణ కేంద్రం, అర్బన్ వెలుగుమట్ల ఫారెస్ట్ ఖమ్మం లోగో ఆవిష్కరణ, లాఫింగ్ యోగ ఫెస్ట్ వంటి కార్యక్రమాలు ఉ ంటాయని తెలిపారు. ప్రతి వ్యక్తి ఆనందంగా, శక్తివంతంగా, బలమైన సమాజ నిర్మాణం కోసం ఈ సదస్సు నిర్వహిస్తున్నా మని, యోగ విద్యను పాఠ్యాంశంగా చేర్చితే నేరరహిత, వేధింపులేని, దోపిడీలేని అభివృద్ధి సమాజం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్, పాషా, శ్రీను, కృష్ణ, సత్యం, రాము తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వ్యతిరేకి రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దహనం

**బీసీ నాయకుల ముందస్తు అరెస్ట్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇస్తున్న 42 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ బీసీ ద్రోహులైన రెడ్డి జాగృతి నాయకులు హైకోర్టులో కేసు వేసి స్టే తెప్పించి బీసీ రిజర్వేషన్ నిలుపదల చేయించినం దుకు నిరసనగా వారి దిష్టిబొమ్మను దానం చేశారు. బిసి జిల్లా నాయకులు నరాల సుధాకర్, సత్య ప్రకాష్, కొయ్యడ శంకర్ లను ముందస్తు అరెస్టు చేసి నాలుగోవ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించినప్పటికీ పెద్ద ఎత్తున బీసీలు హాజరై నిరసన కార్యక్రమం చేపట్టినారని నగర అధ్యక్షుడు దర్శనం దేవేందర్ అన్నారు. ఎవ్వరు అడ్డుపడిన ఎవ్వరు ఎన్ని కుట్రలు చేసిన బీసీలకు న్యాయంగా చెందాల్సిన హక్కులను సాధించుకుంటామని అన్నారు, అప్పటివరకు నిరంతర పోరాటం చేస్తామని బిసి ద్రోహులకు తగిన గుణపాఠం నేర్పుతామని బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోల్కం గంగ కిషన్ అన్నారు. భవిష్యత్తులో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేస్తామని రాష్ట్ర నాయకులు ఆకుల ప్రసాద్, బసవ సాయిరాజ్, విజయ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో దర్శనం. దేవేందర్ తో పాటు పోల్కం గంగ కిషన్, బగ్గలి అజయ్, విజయ్, శ్రీలత, ఆకుల ప్రసాద్, బసవసాయి, జయ, రుక్మిణి, మాకు రవి, తోట మహేష్, సత్యనారా యణ, బాలన్న, రూరల్ నాయకులు నర్సయ్య, కెంపు సాయిలు, దేవేందర్ తదితరులున్నారు.

## సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీందర్‌ను కలిసిన రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్.

**సమస్యలు వివరించిన రాష్ట్ర మిల్లర్స్ అధ్యక్షులు గణపతి రెడ్డి..**

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాలు, సివిల్ సప్లై కమిషనర్హాస్టీఫెన్ రవీంద్రని కలిసి రా రైస్ మిల్లర్స్ సమస్యలు విన్నవించి, వినతి పత్రం సమర్పించిన రాష్ట్ర రారైస్ మిల్లర్స్ అధ్యక్షులుహొగణపతి రెడ్డి , కార్యదర్శి వీరేశం , కిష్టయ్య , కామారెడ్డి జిల్లా రైస్ మిల్లర్స్ ఉ పాధ్యక్షులు, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్కమ్మ సత్య నారాయణ ,వివిధ జిల్లాల రైస్ మిల్లర్స్ పాల్గొన్నారు.



## జాన్కంపేట్ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మరోసారి చోరీ..

**హుండీ పగులగొట్టి నగదు అపహరణ...**

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



ఎడపల్లి మండలం,జానకంపేట్ గ్రామ శివారులోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు మరోసారి చోరీకి పాల్పడ్డారు. ఆలయ హుండీ తాళాలను పగలగొట్టి,అందులో ఉన్న నగదును దుండగులు దోచుకెళ్లారు. ఈచోరీతో ఆలయ అధికారులు, భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వేణు తెలిపిన వివరాల ప్రకారం...పగలగొట్టిన హుండీలో దాదాపు వెయ్యి రూపాయల లోపు నగదు ఉండి ఉండవచ్చని అంచనా వేశారు. ఈ ఆలయంలో గతంలో కూడా ఇదే తరహాలో అనేకసార్లు దొంగతనాలు జరిగాయని,ఈ నెల 3వ తేదీన సైతం గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారని తెలిపారు. పదేపదే జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో,ఈ చోరీకి కూడా పాత నేరస్తులే పాల్పడి ఉ ంటారని అధికారులు, స్థానికులు భావిస్తున్నారు. ఆలయ ఈవో వేణు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆలయ భద్రతను పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని భక్తులు కోరుతున్నారు.

## తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీలో హెల్త్ క్యాంప్

టైమ్స్ ఆఫ్ వార్త–భిక్కనూర్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీ ను డాక్టర్ దివ్య, సందర్శించి హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలను పరిశీలించి తగు సూచనలు, మందులను ఇచ్చారు. హాస్టల్ సందర్భంలోఎక్కువగా పిల్లలు స్కాబిస్ వ్యాధితో బాధపడుతున్నారని గుర్తించి పిల్లలంద రినీ కూర్చొని పెట్టి వ్యక్తిగత పరిశుభ్రత గురించి విపులంగా వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల స్కాబీస్ వ్యాధి రాదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దుప్పట్లను, తువ్వాలను, ప్రతి వారం వేడి నీటిలో శుభ్రం చేసుకోవాలని, మరియు స్నానం చేసేటప్పుడు వేడి నీటిని ఉ పయోగించాలని, చేతి గోర్లును, ఎప్పటికప్పుడు కత్తిరించాలని వేళ్ళ సందుల్లో చిన్న కురుపులాగా వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని, తండ్రి దుస్తులను ధరించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్, మరియు సూపర్వైజర్ రాజమణి, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఏఎన్ఎం, యాదమ్మ, ఆశా కార్యకర్త నీలిమ, కళాశాల సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## పాత వర్నిగ్రామంలో బారాస నాయకుల ఎన్నికల సన్నాహక సమావేశం...

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్స్ వాడ నియోజకవర్గం వర్ని మండలం పాతవర్ని గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం అల్లం హరీష్ అధ్యక్షతన శుక్రవారం నాడు జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా ఉమ్మడి రాష్ట్ర మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాసరావు మాట్లాడతూ కార్యకర్తలు అందరూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో కష్ట పడి పనిచేసి మన అభ్యర్థి ఎవరినైనా గెలిపించు కోవాలి అని తగు సూచనలు, సలహాలు ఇచ్చారు,ఈ కార్యక్రమం లోగ్రామ కార్యదర్శి, సొసైటీ డైరెక్టర్ భద్రప్ప, మాజీ ఎంపీటీసీ లు నాగభూషణం, చౌక్కం వీరయ్య, సొసైటీ డైరెక్టర్ గంగప్ప,,మాజీ సొసైటీ డైరెక్టర్ వెల్మల అశోక్, మాజీ గ్రామ అధ్యక్షులు పెద్దపుల్ల శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు జంగం రాచప్ప ,అర్వ నాగప్ప,బెల్లిడిగే సుభాష్, లోకుల అశోక్, చాకలి లక్ష్మయ్య, జంగం రాచప్ప, పేర్క గోపాల్,గుని శ్రావణ్, దర్శనం చిన్న సాయిలు,భద్రప్ప, మొండి సాయిలు యువ నాయకులు రాహుల్, సచిన్ , గంగా కిరణ్,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీలో ప్యాడి డ్రైయ్యర్ ను వినియోగించుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో ధాన్యం ఆరబెట్టుకోవడానికి వీలుగా ఏర్పాటుచేసిన ప్యాడి డ్రైయర్ ను వినియోగించుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ కోరారు. ఈ డ్రైయర్ ను మార్కెట్ కమిటీ ఆవరణలో శుక్రవారం చైర్మన్ చీల శంకర్ ప్రారంభించారు. 13 లక్షల వ్యయంతో దీనిని కొనుగోలు చేసినట్లు ఆయన వివరించారు. ధాన్యం ఆరబెట్టుకునే సమయంలో రైతుల ఇబ్బందులను గమనించి ఈ యంత్రాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ శరత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి భారతి ,సహకార సంఘం అధ్యక్షులు ఉమాకాంత్ ,కార్యాలయ సిబ్బంది భూమయ్య,రైతులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
11-10-2025


## పౌరుల అభ్యర్థనలను సకాలంలో స్పందించడానికి

# సమాచార హక్కు చట్టం 2005

**అక్టోబర్ 5నుండి 16 వరకు నిర్వహించే ఆర్.టి.ఐ వారోత్సవాలను విజయవంతం చేయండి**

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశం**




టైమ్స్ అఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

2005లో ప్రభుత్వం రూపొందించిన సమాచార హక్కు చట్టం పౌరుల అభ్యర్థనలను సకాలంలో స్పందించడం కోసమేనని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. సమాచార హక్కు చట్టం యొక్క ప్రాథమిక అంశం, పౌరులకు శక్తిని ఇవ్వటం, ప్రభుత్వం పని తీరులో పారదర్శకత మరియు జాబుదారితనాన్ని ప్రోత్సహించడం సమాచారం పేరుతో ప్రభుత్వ యంత్రంగానికి అవసరమైన జాగృతిని కల్పించే యంత్రాంగం మరింత బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ హనుమంతరావు కోరారు. ఇందుకోసం ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత , జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించిన సమాచార హక్కు (RTI) చట్టం, 2005 పైన జిల్లా అధికారులందరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో అక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి లో నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా జిల్లా స్థాయి లో అన్ని శాఖల అధికారులకు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా పౌరులకు సాధికారత కలిగిందని,అధికారులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునే హక్కు పౌరులకు లభించిందన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబుదారీగా ఉండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారన్నారు. ఆర్టిఐకి సంబందించిన దరఖాస్తులను పరిష్కరించడం లోఇప్పటివరకు అన్ని శాఖల అధికారులు బాగా పని చేయడం జరిగింది.ఇప్పటి వరకు చాలా అప్లికేషన్ డీస్పోజ్ చేయడం జరిగింది. ముమ్ముందు కూడా ఇలాగే ఎప్పటికప్పుడు ఆర్ టిఐ అప్లికేషన్ లను త్వరగా పరిష్కరించాలన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు ఈ చట్టం లో పొందుపరిచిన ప్రతి అంశం పైన అవగాహన ఉంటే... ప్రతీ దరఖాస్తుకు సమాధానాన్ని ఇవ్వడం సులభమన్నారు.ఎప్పటికప్పుడు అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బందికి చట్టం మీద అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృతిక, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ ,అన్ని శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**13 నుండి యధావిధిగా ప్రజావాణి కొనసాగింపు**

రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం అక్టోబర్ 13 నుండి యధావిధిగా కొనసాగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని, అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి, తమ సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## పాత వాటర్ ట్యాంక్ కూలిపోయే ప్రమాదం..

**బిజెపి నాయకుల ఆందోళన..**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర్ కాలనీ చౌరస్తాలో ఉన్న పాత వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది దీనిని వెంటనే తొలగించి కొత్త ట్యాంక్ నిర్మించాలని బిజెపి నాయకులు మున్సిపల్ అధికారులను శుక్రవారం డిమాండ్ చేశారు. రోడ్డు పక్కనే ఉన్న ఈ ట్యాంకు ఎప్పుడైనా కూలిపోవచ్చునే భయంతో కాలనీ ప్రజలు ప్రమాద బీతితో జీవిస్తున్నారని వర్క్ తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ కార్డు ఇంటింటికి చేరాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో రాఖీలకు సంబంధించిన కార్డును నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే దిగాల గణేష్ గుప్తా చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బాకీ కార్డు ప్రతి ఇంటికి చేరాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో గడిచిన రెండు సంవత్సరాల కాలంలో వివిధ పథకాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి ప్రజలకు బాకీపడ్డ డబ్బుల వివరాలు తెలియజేస్తూ బాకీ కార్డులను నాయకులకు, కార్యకర్తలకు అందజేసి డివిజన్లలో ప్రతీ ఇంటికి చేరే విధంగా పంపిణీచేయమని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల పిలుపునిచ్చారు.

## శేరిలింగంపల్లి డివిజన్ నూతన కార్యవర్గ సభ్యుల నియామకం

**పత్రాలు అందజేసిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



మసీద్ బండ ,కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి డివిజన్ కు సంబంధించిన వివిధ మోర్చాలను అధ్యక్షులను, జనరల్ సెక్రెటరీ నియమిస్తూ డివిజన్ అధ్యక్షుడు కిషోర్ ముదిరాజ్, కంటెస్టెడ్ కార్పోరేటర్ ఎల్లేష్, మాజీ అధ్యక్షుడు రాజు శెట్టి కురుమ, ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేస్తూ బాధ్యతలు పొందిన ప్రతి ఒక్కరూ విధిగా ప్రజా సమస్యలపై పోరాడుతూ మీకు సంబంధించిన ప్రతి బూతులో దాదాపు 600 మందిని నేరుగా కలిసి వారికున్న సమస్యలను , ఇబ్బందులు తెలుసుకొని పరిష్కరించే దిశగా కృషి చేస్తూ వారిని భారతీయ జనతా పార్టీ వైపు చూసే విధంగా ఆకర్షించాలని తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలుపుతూ రేపు జరగబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో శేరిలింగంపల్లి డివిజన్లో కాషాయ జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రవికుమార్ యాదవ్ కోరారు. శేరిలింగంపల్లి డివిజన్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా విజయలక్ష్మి, మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ మాధవి , నాగమణి , వరలక్ష్మి , డివిజన్ జిఎస్ సత్యవాణి,బీజేవైఎం ప్రెసిడెంట్ మహేష్, డివిజన్ ట్రెజరర్ ఆలకుంట అజయ్, బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్, వికాస్, భార్గవ్ విజయ్, వికాస్, గౌతమ్ గౌడ్, జి ఎస్ అరవింద్, తదితరులని నియమించారు..

# డివిజన్ వైద్యాధికారిపై ఇష్టారాజ్య ఆరోపణలు

**జిల్లా అధికారుల ప్రమేయం లేకుండా డిప్యుటేషన్లు .. స్థానికుల్లో ఆగ్రహం**





టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

జిల్లా వైద్యశాఖ ఉన్నతాధికారుల అనుమతి లేకుండా, లిలిబాన్సువాడ డివిజన్ వైద్యాధికారి ఇష్టారాజ్యంగా విధుల బదిలీలు, డిప్యూటేషన్లు చేపడుతున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఉన్న విభాగం, ఇప్పుడు లిలిఅధికారుల చేతివాటంలిలి కారణంగా విమర్శలకు గురవుతోంది. సమాచారం ప్రకారం.. ఇటీవల బిచ్కుంద మండలం పుల్కల్ పిహెచ్సి పరిధిలో ఒక మెయిల్ ఏఎన్ఎంను కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న సెంటర్‌కి డిప్యూటేషన్ ఇచ్చినట్లు తెలిసింది. జిల్లా వైద్యాధికారుల అనుమతి లేకుండా ఈ చర్య తీసుకోవడం, డివిజన్ అధికారిపై అనుమానాలు పెంచింది. స్థానికులు చెబుతున్న దానిమేరకు ఆ మెయిల్ ఏఎన్ఎం స్థానికంగా ప్రైవేట్ క్లినిక్ నడుపుతూ ఎక్కువ సమయం అక్కడ గడుపుతున్నాడట. ప్రభుత్వ ఆసుపత్రికి రానున్న మందులు, సెలైన్ బాటిల్స్ వంటివి కూడా ప్రైవేట్ క్లినిక్‌లో వాడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాంట్రాక్ట్ ఉద్యోగం నుండి రెగ్యులర్ అయిన ఆ ఏఎన్ఎంను వెంటనే పక్క సెంటర్‌కు డిప్యూట్ చేయడంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. 'ఉన్నతాధికారుల అనుమతి లేకుండా, సొంతంగా పత్రాలు సృష్టించి డిప్యూటేషన్‌లు ఇవ్వడం డివిజన్ అధికారికి తగదు' అని స్థానికులు మండిపడుతున్నారు. ఆరోగ్య సేవల బదులు వ్యక్తిగత అనుకూలతలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ శుక్రవారం పుల్కల్ పిహెచ్సిని ఆకస్మికంగా సందర్శించి, ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. పిహెచ్సీలో జరుగుతున్న పనితీరుపై సమీక్ష నిర్వహించారు. స్థానిక ప్రజలు ఉన్నతాధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మంచి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి

**రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి**

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్



ఆశా వర్కర్లకు నెలకు కనీస వేతనం రూ.26,000, ఉద్యోగ భద్రత, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి డిమాండ్ చేశారు . కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ 4వ జిల్లా మహాసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కరోనాకాలంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన ఆశా వర్కర్లను డబ్ల్యూహెచ్ఓ సహా అనేక అంతర్జాతీయ సంస్థలు గౌరవించినా, కేంద్ర ప్రభుత్వం మాత్రం సరైన గుర్తింపు, గౌరవం ఇవ్వడం లేదని ఆమె విమర్శించారు. "నిర్దిష్టమైన పనిగంటలు లేకుండా, వేతనం తగినంత ఇవ్వకుండా ఆశా వర్కర్లను వెట్టి చాకిరి లాగా పనిచేయిస్తున్నారు. గ్రామీణ వైద్య వ్యవస్థ నిలదొక్కుకోవడంలో ఆశా వర్కర్ల పాత్ర కీలకం" అని జయలక్ష్మి అన్నారు. ఎన్నికల ముందు రూ.18,000 వేతనం ఇస్తాం' అని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తరువాత మాట తప్పిందని విమర్శించారు. సమస్యలపై ప్రశ్నిస్తే ఆశా వర్కర్లను అరెస్టులు చేసి కేసులు బనాయించడం ప్రజాస్వామ్య హననం అని ఆమె మండిపడ్డారు. కార్మికుల హక్కులపై నిర్బంధం ప్రయోగించడం విషయంలో కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఒకే రకమైన వైఖరిని చూపుతున్నారని ఆమె ఆరోపించారు. ఆశా వర్కర్లకు రూ.50 లక్షల ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్, అంత్యక్రియల ఖర్చు, సురక్షితమైన పని కేంద్రాలుకల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. "సమస్యల పరిష్కారం కోసం పోరాటమే మార్గం" అని స్పష్టం చేశారు. జిల్లా మహాసభ ప్రారంభోత్సవంగా సిఐటియు జెండాను రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి రాజశ్రీ, యూనియన్ నాయకులు ఇందిరా, రాజనర్సు, అరుణ్ కుమార్, వీరయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా పీసీసీ అబ్జర్వర్‌గా బద్దం ఇంద్రకరణ్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



నల్గొండ జిల్లా పీసీసీ అబ్జర్వర్‌గా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. బిక్కనూర్ మండలం రామేశ్వరపల్లికు చెందిన ఇంద్రకరణ్ రెడ్డికి నూతన కమిటీల ఏర్పాటు, పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం వంటి బాధ్యతలు అప్పగించారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ కార్యకలాపాలను సమర్థంగా సమన్వయం చేయాలని పీసీసీ అధ్యక్షుడు సూచించారు. కాంగ్రెస్ శ్రేణులు ఈ నియామకాన్ని హర్షిస్తూ, ఇంద్రకరణ్ రెడ్డి పార్టీ విస్తరణలో కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999